ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శనివారం 03, ఆగష్టు 2024 16 పేజీలు




## మాకు డబుల్‌బెడ్ రూంలు ఇవ్వండి ..!
జాతీయ రహదారిపై గోదావరి వరద బాధితుల ధర్నా





# గంట సమయం.. నూరేళ్ల.. జీవితం

2వ పేజీలో...

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మనిషి బతకడానికి డబ్బులు కావాలి...పిల్లల చదువులకు పైసలు సంపాదించాలి...ఆడపిల్ల పెళ్లికి కట్నంను వెనుకేయాలి...ఈ ఆలోచనలే మనిషిని

- -గుండెపోటు..ఊబకాయులు పెరుగుతున్నారు
- -బద్దకానికి మూల్యం అనారోగ్యానికి ఆయుధం
- -యోగా..వ్యాయామం చేస్తేనే ఆరోగ్యం బాగు
- -రెప్పపాటులో కుప్పకూలుతున్న మనుషులు
- -జాతీయ సర్వేలతో వెల్లడవుతున్న నమ్మలేని నిజాలు



దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్దిని అందించేలా

# చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం,ఆగస్టు 2, ప్రభాతవార్త:
దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్దిని అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో దళితబంధు చింతకాని మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి, పథక అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకాని మండలంలో దళితబంధు పథక అర్హులైన లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందన్నారు. మండలంలో 25 గ్రామాల నుండి 3462 మంది అర్హులైన లబ్దిదారులను గుర్తించి దళితబంధు పథకం క్రింద వివిధ రకాల యూనిట్లను మంజూరు చేసి, గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. యూనిట్ల విలువను బట్టి దళితబంధు పథక అర్హత మంజూరు మొత్తం నుండి నిధులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. 1888 మంది లబ్దిదారులకు పూర్తి మొత్తం అందజేయగా, మిగతావారికి వారి ఎంపిక ప్రకారం మొత్తాన్ని 2లో...

# 247 కేజీల గంజాయి పట్టివేత

- రూ.62లక్షలు ఉంటుందని అంచనా
- అదుపులో ఆరుగురు వ్యక్తులు, మరో ఆరుగురి కోసం గాలింపు చర్యలు
- వివరాలు వెల్లడించిన పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్




## ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయ్

-విధుల పట్ల ఏ మాత్రం అలసత్వం వహించినా సహించేది లేదు : ఐటిడిఏ పీవో బీ.రాహుల్

16లో...






# గంట సమయం.. నూరేళ్ల జీవితం.!

(మొదటి పేజీ తరువాయి..)

అనునిత్యం వెంటాడుతుంటాయి..ఒక్క రోజు పనికి పోకున్నా జీతం కట్ చేస్తారు..అంటూ ప్రతి ఒక్కరూ ఉదయం లేచిన గడియ నుంచి రాత్రి పడుకునే వారకు బుర్రలో ఆలోచనలు చక్కర్లు కొడుతూనే ఉంటాయి..అందుకే డబ్బున్న మారాజు నుంచి కటిక పేదవాడి వరకు డబ్బు సంపాదనే ధ్యేయంగా తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా మానసికంగా శారీరకంగా చెమటోడ్చుతూనే ఉంటారు..ఈ క్రమంలోనే ప్రతి రోజు పనికి వెళ్లామా..సాయంత్రం ఇంటికొచ్చామా ఉన్నది లేనిది తినిపడుకున్నామా అనే కాలచక్రంలో జీవితాన్ని గడిపేస్తున్నారు. వచ్చే వేతనాన్ని పైసా పైసా కూడబెడుతూ పోగుచేసే పనిలో పడుతన్నారు..ఇది నిత్య జీవితంలో ప్రతి వ్యక్తి చేసే ప్రక్రియ ఇంత వరకు బాగానే ఉన్నా.. మనిషి ఆశలు..కలలు నిజం కావాలంటే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. కానీ నేటి ప్రపంచంలో అరనిమిషంలోనే అప్పటి వరకు ఆరోగ్యంగా ఉండే వారే హఠాత్తుగా కుప్పకూలుతున్నారు. కళ్లముందే నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఏమైందని ముట్టుకునే లోపే పంచప్రాణాలు హరీమంటున్నాయి. ఐనా సరే మనుషుల్లో ఆరోగ్యాల పట్ల అశ్రద్ధ వహిస్తున్నారనే విషయాలు జాతీ సర్వేల్లో వెల్లడవుతున్నాయి. కొంత మంది శారీరకంగా శ్రమించి సరైన ఆహారాన్ని తీసుకోకపోవడం ఒక కారణమైతే మరికొందరు మానసిక రుగ్మతలకు లోనై ఆలోచనలతో నీరసించి పోతున్నారు. తినే ఆహారంపైన నోటికి కళ్లెం వేయక కొందరైతే అమాంతం లావవుతూ ఊబకాయులుగా మారుతున్నారు. మరి కొందరైతే గుండెపోటుతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జబ్బులొస్తే హస్పిటల్‌కు వెళ్లామా మందులు మింగుతున్నామా అనే ధ్యాసే తప్ప మరో ఆలోచనే లేకుండా పోయింది. వీటన్నింటికీ విరుగుడు వ్యాయమం..యోగా అంటూ నిత్యం అందరూ చెబుతున్నా రోజుకు ఒక్క గంట వ్యాయామం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం శోచనీయం. డబ్బులు సంపాదించి కూడబెట్టుకున్నవారు..డబ్బులు సంపాదిస్తున్న వారు డబ్బే పరమావధని భావిస్తున్నారే తప్ప ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్నవన్నీ నిజమవుతాయని ఆలోచించకపోవడం బాధాకరంగానే భావించొచ్చు.

**ఒక్క గంట కేటాయిస్తే చాలు..**

రోజులో ఎన్ని పనులున్నా ఒక్క గంట ఉదయమో సాయంత్రమో వ్యాయామానికి, కాలినడకకు కేటాయిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు. చాలా మంది ఈ గంట సమయంను కూడా కేటాయించలేకప ఓవడం శోచనీయం. ప్రస్తుతం పనికి, ఇంటికే పరిమితమవ్వడం వల్ల శారీరక వ్యాయమం లేక ఊబకాయులు పెరిగిపోతున్నారంటూ జాతీయ సర్వేలు వెల్లడిస్తున్నాయి. తినే ఆహారంలో అధికశాతం జంక్‌ఫుడ్స్‌ను తీసుకుంటుండటంతో కొలస్ట్రాల్ పెరిగి గుండె పోటుకు దారితీస్తున్నాయి. వీటన్నింటికి చెక్ పెట్టాలంటే ప్రతి ఒక్కరూ కాలినడక, వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం వ్యాయామశాలలు, యోగా కేంద్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ మనిషిని నిర్లక్ష్యమనే భూతం వెంటాడటం వల్ల ఇంటి నుంచి బయటకు కాలుపెట్టలేకపోతున్నారు. కనీసం ఇంట్లోనైనా తమ పనితాము చేసుకుంటూ ఇంట్లోని డాబా మెట్లను ఎక్కి దిగడం..చిన్న చిన్న బరువులను మోయడానికి సైతం బద్ధకిస్తున్నారు. ఇవన్నీ అనారోగ్యానికి ఆయుధాలుగా మారుతున్నాయనే చెప్పోచ్చు.

**సెల్‌ఫోన్‌కు కేటాయించే సమయంలో ఒక గంట..**

పని చేసి ఇంటికి రాగానా కనీసం మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా సెల్‌ఫోన్‌లు పట్టుకుని వాట్సాప్‌లు..ఫేస్‌బుక్‌లని, యూటూబ్‌లంటూ గంటల సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సెల్‌ఫోన్‌లకు కేటాయించే గంటల తరబడి సమయాన్ని ఒక గంట మన ఆరోగ్యం కోసం కేటాయిస్తే జీవితం ఎంతో ఆరోగ్యకరంగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. సెల్‌ఫోన్‌లను గంటల తరబడి చూడటం వల్ల కంటిచూపుపై ప్రభావం పడుతున్నా..రేడియేషన్ సమస్యలు తలెత్తుతున్నా పట్టించుకోకపోవడం అనారోగ్యాలకు మరో కారణమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు అన్నం తినడం లేదని హోంవర్క్ రాయడం లేదని మారం చేస్తున్న తరుణంలో తల్లిదండ్రులే సెల్‌ఫోన్‌లను చేతికిచ్చి వారిని బానిసలుగా మారుస్తున్నారని సర్వేల్లో వెల్లడవుతున్నాయి. చందమామ రావే జాబిల్లి రావే అనే రోజులు పోయి యూటూబ్‌లో రీల్స్ చూడు..జోకులు చూడంటూ ఫోన్‌లను పిల్లలకిచ్చి ఆగం చేస్తున్నారు. దీంతో ఐదేళ్ల పిల్లలకు కళ్లకు అద్దాలొస్తున్న దుస్తితి. మరికొందరైతే సెల్‌ఫోన్‌లకు అలవాటు పడి అవి దూరమైతే ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు లేకపోలేవు. మరి కొందరు పిల్లలైతే మానసికంగా కుంగిపోయి ఎప్పుడు ఏంచేస్తారో తెలియని దౌర్భాగ్య స్థితికి చేరుకుంటుంది ప్రస్తుత సమాజం. ఆలోచిద్దాం..ఆచరిద్దాం..

ఇప్పటికైనా మనిషి తనకన్న కలలను నెరవేర్చుకోవాలంటే కేవలం డబ్బులే ప్రాధాన్యం కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. పైసలెన్ని ఉన్నా మాయరోగం చెప్పిరాకపోతుండటంతో అర్ధాంతరంగా జీవితాలను ముగించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆరోగ్యంగా ఉన్నామనే భావనను పక్కన పెట్టి ఆరోగ్యంగా ఉండెందుకు ప్రయత్నిస్తూనే ఉండాలని అందులో బాగంగానే వ్యాయామం..యోగాను ప్రతి రోజు ఆచరించాల్సిందే..ఇక ఇంటి తిండికి ప్రాధాన్యతనివ్వాలని..బజారులో దొరికే జంక్ ఫుడ్స్‌ను, బిర్యానీలను నోటికి దూరంగా ఉంచితేనే అధిక బరువు, గుండెపోటు నుంచి విముక్తులమవుతామని భావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని యాదిమరవకండి.

# క్షేత్ర స్థాయి అధ్యయనాలు ఎంతో అవసరం



సెక్రటరీయేట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

క్షేత్రస్థాయి అధ్యయనాలు విధుల నిర్వహణకు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాలక్ష బారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటరీయేట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో కలెక్టర్ సమావేశమై వారి క్షేత్రస్థాయి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన వున్న కుటుంబాల కార్యకలాపాలు, బృందాలుగా వెళ్లిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులు, వారి పర్యటనలో అనుభవాలు, గ్రామల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి కలెక్టర్‌కు వివరించారు. గ్రామాల్లో పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవని, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉన్నట్లు కొన్ని చోట్ల ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు, రెండు పడకల ఇండ్ల వద్ద పారిశుధ్య సమస్యలు ఉన్నట్లు వారు వివరించారు. ఆర్గానిక్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కోతుల సమస్య చాలా చోట్ల ఉన్నట్లు సిసి డ్రైయిన్లు లేవని, వాటర్ హార్వెస్టింగ్ చర్యలు తీసుకోవాలని, సోలార్ పవర్‌ను ప్రోత్సహించాలని, గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలు పటిష్టంగా ఉన్నాయని కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో న్యూటీ గార్డెన్లు పెంచుతున్నట్లు, మధ్యాహ్న బోజనంలో పోషకాహారం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. సోలార్ పవర్‌కి సబ్సిడి సమస్య ఉన్నట్లు గ్రామాల్లో వీటి ఏర్పాటుకు ఖర్చు ఎక్కువగా ఉండడంతో వెనకడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోతుల సమస్యకు అడవుల నరికివేతతో కోతులకు ఆహార సమస్య రావడంతో గ్రామాల్లోకి వస్తున్నాయని అడవులను అభివృద్ధిపర్చడం, పండ్ల మొక్కలు నాటి సంరక్షించడం చేస్తున్నట్లు తెలిపారు. కుక్కల సమస్యకు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ద్వారా స్టరీలైజేషన్, వ్యాక్సినేషన్ చేస్తున్నట్లు ఆయన అన్నారు. అందుబాటులో ఉన్నవనరులతో గ్రామాల్లో మౌళిక సదుపాయాలు, సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరిస్తున్నట్లు ఆయన అన్నారు. అధికారులుగా జవాబుదారితనంతో పనిచేయాలని, ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల మనసులో స్థానం సంపాదించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎంసిహెచ్‌ఆర్డి జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి ఆనంద్‌కుమార్, డిపిఎండి.శ్రీనివాస్, కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



# దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్దిని అందించేలా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అందజేశామన్నారు. యూనిట్, యూనిట్ ధర ఇంకనూ దళితబంధు అర్హతలో చెల్లించాల్సిన మొత్తం గ్రామాల వారీగా లబ్దిదారుల వారిగా నివేదిక సమర్పించాలన్నారు. లబ్దిదారులకు మంజూరు యూనిట్, ప్రస్తుతం దాని పరిస్థితి, లబ్దిదారుడు అట్టి యూనిట్‌తో ఉపాధి పొందుతున్నది, ఇప్పటి వరకు మంజూరు పోనూ మిగిలిన సొమ్ముతో ఏమి చేయదల్చుకున్నది యూనిట్ సంబంధ ఉపకరణాలు లేదా మరో యూనిట్ మంజూరు విషయమై లబ్దిదారునితో చర్చించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, లబ్దిదారునికి ఆర్ధికాభివృద్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పిసిఈవో ఎస్.వినోద్, ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి నవీన్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, చింతకాని మండల దళితబంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకి ఎంతో ఆరోగ్యకరం

## ఖమ్మంలో ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

**ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**




తల్లిపాలు బిడ్డకి ఎంతో ఆరోగ్యకరమని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖచే నిర్వహించిన ర్యాలీని పెవిలియన్ గ్రౌండ్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలుపుతూ నినాదాలు సాంస్కృతిక సారధి కళాకారుల పాటలతో ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రి వరకు ప్రధాన రహదారి వెంబడి సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాలు తమ బిడ్డలకి చాలా ఆరోగ్యకరమని ప్రసవించిన అరగంటలోపు ముర్రుపాలు పట్టించాలని, అవి లేత పసుపు రంగులో ఉంటాయని, పిల్లల రోగ నిరోదక శక్తిని పెంచుతుందని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలని ఆయన అన్నారు. డబ్బా పాలు ఆరోగ్యానికి హానికరమని ఆరు నెలల వరకు నీరు, తేనే వంటి ఏ పానీయం పసి పిల్లలకు పెట్టకూడదని ఆయన తెలిపారు. గర్భవతులు మంచి పోషకాహారం తీసుకోవాలని, పప్పుదాన్యాలు, మాంసకృత్తులు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు న్యూట్రిషన్ ఆహారం ఇస్తారని, అందరు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత అందరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, జిల్లా వైద్యఆరోగ్య అధికారిణి డా.బి.మాలతి, జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపప్రతి సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే 5 సమస్యలపై వినతి



*రుద్రంపూర్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*
పీవీకే 5 గనిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్ పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఆధ్వర్యంలో ఎండీ రజాక్ అధ్యక్షతన జరిగింది. సెక్రటరీ జనరల్ త్యాగరాజన్ పాల్గొని మాట్లాడుతూ... భూగర్భనిలో పనిచేస్తున్న కార్మికులకు గాలి, నీరు లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, పనికి తగ్గ మ్యాన్‌పవర్‌ను ఇవ్వాలని, కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని, అదే విధంగా సర్ ఫేస్, అండర్ గ్రౌండ్‌లో కార్మికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కలినపంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్బర్ట్, రాజేశ్వరరావు, ఐమన్స్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



*పాల్వంచ రూరల్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*
పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. డాక్టర్ సుకృత పాల్గొని ఆస్పత్రి సిబ్బందితో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దీప, టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది సంపత్, డీపీఏ రాము, పాల్వంచ ప్రాజెక్టు సోనీ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అన్నారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి

*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



ఈ నెల 5 నుండి ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ శుక్రవారం తెలిపారు. తహాశీల్దార్ కన్వీనర్‌గా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలపై ఖమ్మం వెళ్ళకుండా ఇక్కడే మండల అధికారులకు విన్నవించుకోవచ్చని తహాశీల్దార్ వివరించారు.మండల ప్రజలు ఈ సదవకాశంను వినియోగించుకోవాలని కోరారు.సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం చారిత్రాత్మక తీర్పు

*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ మండల నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్ అన్నారు.కామేపల్లి మండల వ్యాప్తంగా ఆనందోత్స వంతో తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం సంబురాలు నిర్వహించారు.స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. .గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని 50ఏళ్ళ సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించిందని పేర్కొన్నారు.ఎన్నో ఏళ్ళ పోరాటానికి నేడు ఫలితం లభించిందని, ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కిందని, దశాబ్దాల కల నెరవేరిందని స్పష్టం చేశారు.దళితులందరికి ఇది పండుగరోజు అని ఇంటింటా సంబురాలు జరుపుకునే రోజు అని ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర సాధనకు మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఎంత కీలకమో.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో మందకృష్ణ మాదిగ పాత్ర అంతే కీలకమన్నారు.ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ ఉద్యమం నుంచే బీఆర్ఎస్ పోరాటం చేస్తున్నదని ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించారని అదే తీర్మానం కాఫీని దళిత నాయకులను ఢిల్లీకి వెంట తీసుకువెళ్ళి ప్రధాని మోదీని కలిసి వివరించారని గుర్తు చేశారు.

## రైతులకు త్వరితగతిన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నాం

### - కొత్తగూడెం సర్కిల్ ఎస్ఈ భీకంసింగ్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*
రైతులకు త్వరితగతిన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ భీకంసింగ్ తెలిపారు. గ తేడాది 8 నెలల్లో 2080 సర్వీసులను మంజూరు చేశామని, ఈ ఏడాది 1.12.2023 నుంచి 31.7.2024 వరకు 2344 సర్వీసులను మంజూరు చేశామన్నారు. దాదాపు 12.7 శాతం పెరిగిందని అన్నారు. సర్వీసుల మంజూరు మొత్తం ఆన్‌లైన్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు ధరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉంది, ఎవరి దగ్గర పెండింగ్ ఉంది, దానికి గల కారణాలను సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్‌లో చూసుకునే వెసలుబాటు ఉందన్నారు. దీనిద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా తొందరగా మంజూరు అవుతున్నాయని అన్నారు. అలాగే ఈ స్టోర్స్ విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్‌ను ఆన్‌లైన్ ద్వారా రిజర్వు చేసుకొని మెటీరియల్‌ను కావాల్సి న సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వల్ల వెంటనే మంజూరుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

## జన్మదినం సందర్భంగా ఆలయానికి వితరణ



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*
పట్టణంలోని భజనమందిరం దేవాలయంలో చేపడుతున్న జీర్ణోద్ధరణ కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవకులు, వాసవీ క్లబ్ అంతర్జాతీయ సమన్వయకర్త పల్లపోతు శ్రీనివాస్, కవితశ్రీలక్ష్మీల ద్వితీయ కుమార్తె లక్ష్మీశరణ్య జన్మదినం సందర్భంగా ఆలయానికి వితరణ చేశారు. భజనమందిరం దేవాలయానికి రూ.51 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం లక్ష్మీశరణ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. లక్ష్మీ వారం రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న వాసవీ క్లబ్ అంతర్జాతీయ సమన్వయకర్త పల్లపోతు శ్రీనివాస్ కుమార్తె లక్ష్మీశరణ్యకు అంతా మంచి జరగాలని అందరూ ఆకాంక్షించారు. జీర్ణోద్ధరణ అనే ఒక పవిత్ర కార్యక్రమం చేపడుతున్న శుభ సందర్భంగా, ఆ పవిత్ర కార్యక్రమాన్ని తనవంతు ఉడతా భక్తిగా, అక్షరాల యాభై ఒక్క వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిందని, చిరంజీవి లక్ష్మీ శరణ్యకు సాయిబాబా కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని కోరుకుంటున్నారు.

## కోనో కార్పస్ మొక్కలను తొలగించండి : జలాల్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉన్న కోనో కార్పస్ మొక్కలను తొలగిస్తుండటం హర్షనీయమని సేష్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. అన్ని ప్రాంతాల్లో మొక్కలను తొలగిస్తుంటే కొత్తగూడెం మున్సిపాలిటీలో ఇంకా తొలగించే కార్యక్రమం చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 36 వార్డుల్లో, రహదారుల వెంట కోనో కార్పస్ మొక్కలు ఎక్కడ ఉన్న తొలగించేందుకు అధికారులు పాలకవర్గం చొరవ చూపాలని, మొక్కలు తొలగించిన స్థానంలో పూల మొక్కలు నీడనిచ్చే మొక్కలు ఏర్పాటు చేయాలని ఆయన నేడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

----------------------------------------




## అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

*చంద్రుగొండ, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



మండలంలోని అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన రైతు పోట్రు వెంకటనారాయణ (40) అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. శుక్రవారం పోలీసులు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు... మృతుడు వెంకటనారాయణ గురువారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం వెతుకుతుండగా బెండాలపాడు సమీపంలోని రైల్వేట్రాక్ పక్కన శవమై పడి ఉన్నాయి. తన తమ్ముడు పొలానికి వెళ్లి రైల్వే ట్రాక్ పక్కన ఉన్న శవమై పడి ఉన్నాడని సోదరుడు సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య వాణి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వైద్యనిపుణుల నియామకానికి ముఖాముఖిలు

*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు2 - ప్రభాతవార్త:*
వైద్యశాలలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, అనస్థీషియా స్పెషలిస్టులను కాంట్రాక్టు పద్దతిన నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ప్రాంతీయ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ రామకృష్ణ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 5 నుంచి 11 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రాంతీయ వైద్యశాలలో విద్యార్హత, అనుభవ ధృవీకరణ ఒరిజినల్, ఫోటోస్టెంట్ పత్రాలతో హాజరుకావాలని కోరారు. గైనకాలజీ స్పెషలిస్టుకు రూ.2లక్షలు, అనస్థీషియా స్పెషలిస్టుకు రూ.1.5లక్షల నెలవారిగా చెల్లిస్తామన్నారు.

## శ్రీచైతన్య విద్యార్థులను అభినందించిన పాల్వంచ ఎస్సై రాఘవులు



*పాల్వంచ టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీకిలోని శ్రీచైతన్య విద్యార్థులు జూలై 21వ తేదీన హైదరాబాద్‌లో 1వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2024 నిర్వహించిన కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనపర్చినందుకు గాను పాల్వంచ ఎస్సై రాఘవయ్య శ్రీచైతన్య స్కూల్‌లో 6వ తరగతికి చదువుతున్న కే.ప్రణవి, కే.లోహితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ మరియమ్మ, రాము తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇంతటి ప్రతిభ కనపర్చిన విద్యార్థినులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## సలికినేని రాజశేఖర్‌కు డాక్టరేట్

*పాల్వంచ టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంగళరావునగర్‌లో జిల్లా సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడైన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ విభాగ పరిశోధకుడు సలికినేని రాజశేఖర్‌కు డాక్టర్ ప్రధానం చేస్తున్నట్లు యూనివర్సిటీ రీసెర్చ్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన డాక్టర్ జేఆర్ ప్రియదర్శిని పర్యవేక్షణలో పేరెంటల్ బాండింగ్ అండ్ పర్సనాలిటీ డైమన్షన్ ఆఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినట్లు తెలిపారు. ప్రాథమిక పాటశాల ఉపాధ్యాయుడైనప్పటికీ ఎడ్యుకేషన్ విభాగంలో పరిశోధన గ్రంథం సమరినపంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందడంలో ఎంతో విలువైన కృషి చేసినట్లు ఆచార్యనాగార్జున యూనివర్సిటీ విద్యా విభాగం డీన్, బోర్డాఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్, హడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ వారిని ప్రత్యేకంగా




## పీఎం మోడీ, మందకృష్ణల చిత్రపటానికి క్షీరాభిషేకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధమే అని భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో బీజేపీ నేతల సమక్షంలో సంబురాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, మందకృష్ణ మాదిగల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. ఎమ్మార్పీఎస్ 30 యేళ్ళ పోరాట ఫలితానికి సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చిందని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేసిన కార్యకర్త నుంచి నేడు రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకుల వరకు ఎదిగిన ప్రతి ఒక్కరికి, జాతికోసం జాతి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కుటుంబాలను సైతం వదులుకుని జీవితాలను త్యాగం చేసినటువంటి అమరుల త్యాగ ఫలితం అన్నారు. సుప్రీంకోర్టు ద్వారా మాదిగల ఆకాంక్ష లక్ష్యాన్ని నెరవేసేందుకు సహకరించిన భారతప్రధాని నరేంద్రమోడీకు, బీజేపీ పార్టీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అలవాల రాజా పెరియర్, ముద్ద పిచ్చియ్య, గురజాల వెంకటేశ్వర్లు, నహీమియా, మేకల లత, బీజేపీ నేతల ఆవుల సుబ్బారావు, ములిశెట్టి రామ్మోహన్‌రావు, ములిశెట్టి రామ్మోహన్‌రావు, నిడదవోలు నాగబాబు, మోదుగు పెరమయ్య, చింత దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం విజయవాడ కృష్ణాజిల్లా వాస్తవ్యులు యర్రెడ్డి పిచ్చిరెడ్డి, రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## విద్యుదాఘాతానికి మూడు పశువులు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామ సమీపంలో శుక్రవారం విద్యుదాఘానికి గురై మూడు పశువులు మృతిచెందాయి. మండల పరిధిలోని మారేడుబాక గ్రామానికి చెందిన తామ కన్నయ్య అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు, ఆవు మేత మేయుటకు సమీప నర్సాపురం గ్రామం వద్దకు వెళ్ళాయి. చెట్టుకొమ్మలు, విద్యుత్ తీగలపై ఒరిగి, విద్యుత్ తీగలు కిందకు వేలాడబడడంతో పశువులు అటువైపుగా వెళ్ళడంతో విద్యుత్‌ఘాతానికి గురయ్యాయి. దీంతో అక్కడిక్కడే మృతిచెందాయి. మృతిచెందిన పశువుల విలువ సుమారు రూ.1.5లక్షలు పైగా ఉంటాయని పలువురు రైతులు తెలిపారు. దీంతో ఆర్థికంగా దెబ్బతిన్న రైతు తామ కన్నయ్య లబోధిబోమంటున్నాడు.

## ఎస్సీ రిజర్వేషన్‌లను అమలు చేస్తామన్న సీఎం హామీ పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం వెంటనే ఎస్సీ రిజర్వేషన్‌లను అమలు చేస్తామని, అదేవిధంగా రాబోయే ఉద్యోగ నియామకాలలో ఎస్సీ రిజర్వేషన్‌లను అమలు పరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ పట్ల భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, బొంబోతుల రాజీవ్, న్ర రాము, చాట్ల రవికుమార్, ముద్ద పిచ్చయ్య, మందా రవికుమార్, కొప్పుల శ్రీనివాస్, గోపిజాన్, మామిడిపుల్లారావు, చింతాడ రామకృష్ణ, గురజాల వెంకటేశ్వర్లు, ములకలపల్లి మదారి, ములకలపల్లి అశోక్, చుక్క సుధాకర్, పుల్లగిరి నాగేందర్, బలుసుపాటి బాబు, రమేష్, అరికెల్ల భానుప్రసాద్, ముగ్గు రమణ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డిపోలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::




వన మహోత్సవ కార్యక్రమంఽ భాగంగా భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో భద్రాచలం డిపోఆవరణలో శుక్రవారం చెట్లు నాటారు. ఈ సందర్భంగా డీఎం తిరుపతి మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం అలవాటు చేసుకోవాలని, చెట్లను నాటడం వలన కాలుష్యాన్ని నివారించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీర్ చక్రవర్తి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా రాష్ట్రీయ రహదారి

**-వర్షాలకు నానిపోయి కూలిన కల్వర్టు**

**-తాత్కాలిక సపోర్టు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ యువనేత హరీష్‌యాదవ్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

నాగినేనిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని గొమ్మూరు కాలనీ శివారు నందున్న రాష్ట్రీయ రహదారికి ఆనుకుని ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన వర్షాలకు కృంగిపోయి పూర్తిగా కూలిపోయింది. కల్వర్టు ప్రమాద భరితంగా ఉండడంతో వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో స్పందించిన మండల కాంగ్రెస్ యువజన నేత హరీష్‌యాదవ్ తన అనుచరులతో తాత్కాలికంగా కల్వర్టు కంచెను ఏర్పాటు చేశారు. భారికేట్లను ఏర్పాటు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా కంచెను ఏర్పాటు చేయడంతో వాహనదారులు హరీష్‌యాదవ్‌ను ప్రశంసిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



## నేడు జరిగే సున్నం రాజయ్య 4వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ సున్నం రాజమ్మ 4వ వర్ధంతి సభ జూలై 3వ తేదీన సీపీయం కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు జరుగుతుందని, అనంతరం స్థూపం వద్దకు ర్యాలీ ఉంటుందని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్ పాల్గొన్నున్నారని తెలియజేశారు. కావున పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ కూలీ రేట్ల కోసం పోరాడుదాం -వ్యకాస

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండవుల బస్టీలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతున్నాయని, సామాన్య ప్రజలు, వ్యవసాయ కార్మికులు కొనలేని పరిస్థితి, బతకలేని పరిస్థితి దాపురించిందని వాపోయారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనం రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ డబ్బులు, ఉపాధి కార్మికులకు వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో ఉమా,లలిత, సాయికుమార్, సాంబయ్య, పుట్టి కృష్ణ, ఆదెమ్మ, పుల్లయ్య, రవణమ్మ, వీరస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో వివాదాలపై విచారణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామ సమీపంలో ఉన్న ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలో ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయి. ఈ వివాదాలపై పలు పత్రికల్లో కథనాలు రావడంతో గురుకులాల ఆర్సీవో నాగార్జునరావు శుక్రవారం విచారణ చేశారు. జరిగిన సంఘటనలపై ఏకలవ్య సిబ్బందిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు, రేపు మంచినీటి సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

గోదావరి వరదల కారణంగా నీటిలో మురికి హెచ్చు స్థాయిలో ఉండుట వలన పాండవుల గుట్ట ఫ్లాక్యులేటర్, ఫిల్టర్ బెడ్స్ మరమ్మత్తుల చేపట్టుట కారణంగా శనివారం, ఆదివారం త్రాగునీటి సరఫరా చేయలేమని భద్రాచలం మిషన్ భగీరథ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు లేకుండా ఆసుపత్రులు స్థాపించినా, ల్యాబ్‌లను ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ఎం.హెచ్.ఎన్ డా.పీ.చైతన్య, డిప్యూటీ డెమో మొహమ్మద్‌ఫైజ్‌మోహిఉద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు, రక్త పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్ 2010 ప్రకారం వైద్య ఆరోగ్య శాఖ నుంచి అన్ని అనుమతులు తీసుకోవాలని, తనిఖీల సమయంలో చట్టప్రకారం అనుమతులు లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రులు ఆయుష్, నేచురోపతి, సిద్ధా, ఫిజియోథెరఫీ, క్లినికల్ స్థాపన చట్టం కింద నమోదు చేసుకోవాలని సూచించారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ తనిఖీని నిర్వహించి, రికార్డులను నిర్వహించాలని, స్కానింగ్ చేయడానికి వెళ్లే ముందు ఫారమ్ ఎఫ్‌ను పూర్తిగా పూరించి వైద్యఆరోగ్య శాఖకు అందించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం

కొత్తగూడెం కలెక్టరేట్, (ప్రభాతవార్త):

ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంఈవోలు, వైద్యశాఖ, ఇరిగేషన్ అధికారులు, ఏఈలు, ఐకేపీ ఏపీఎంలు, మెప్మా టీఎంసీఎస్‌లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు ఆగస్టు 5 నుంచి 9వరకు ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా చేపట్టాల్సిన రోజువారి కార్యక్రమాలను వివరించారు. జిల్లాలోని అన్నిశాఖల అధికారులు కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. జిల్లాలో గుర్తించి 250 అంగన్‌వాడి కేంద్రాల్లో 15రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

- ఆగస్టు5న 'మన బాధ్యత'లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలి. తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించాలి, పరిశుభ్రత ప్రాధాన్యతను వివరిస్తు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. పాఠశాల విద్యార్థులకు పారిశుద్ధ్యం అవశ్యకతపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలి. చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలను అమర్చాలని అధికారులకు సూచించారు.

- ఆగస్టు 6న 'నీళ్ల పట్టేద్దాం' - నీరుని కాపాడదాంలో భాగంగా తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి, చెరువు కట్టలపై పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలి. తాగునీటి క్లోరినేషన్ పరీక్షలపై అవగాహన కల్పించాలి. ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. నీటిపారుదలశాఖ అధికారులు కాలువలపై మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలి.

- ఆగస్టు7న 'సరిచేద్దాం' లో భాగంగా డ్రైనేజీల్లో పూడికతీత పనులు, నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలి. రహదారుల మధ్య ఏర్పడిన గుంతలను బొగ్గు మిశ్రమం వినియోగించి పూడ్చాలి. ప్రభుత్వ కార్యాలయాలు, జనసముదాయాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలి.

- ఆగస్టు8న 'ఆరోగ్యమే మహాభాగ్యం'లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. తమ ప్రదేశాల్లో ఉన్న కుక్కలను గుర్తించాలి. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, నీటి ద్వారా వచ్చే



వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశాలను నిర్వహించాలి. ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి

- ఆగస్టు9న 'స్వచ్ఛ కార్యాలయం'లో భాగంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి వాటిని తొలగించాలి, కార్యాలయాల్లో, ఇళ్లల్లో ఉపయోగంలో లేని పనికిరాని వస్తువులను తొలగించే కార్యక్రమాలను చేపట్టాలి. కార్యక్రమాలను నిర్వహించిన తరువాత గ్రామాలు, పట్టణ వార్డుల్లో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణ కనిపించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, ఇరిగేషన్ ఈఈ అర్జున్, డీఎంఅండ్‌హెచ్‌ఓ భాస్కర్ నాయక్, పశుసంవర్ధక అధికారి పురందేశ్వరరావు, పరిశ్రమలశాఖ అధికారి తిరుపతయ్య, పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## త్వరితగతిన వ్యవసాయ సర్వీస్‌ల మంజూరు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు2 - (ప్రభాతవార్త):

వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన మంజూరీ చేస్తున్నట్లు ఆ శాఖ కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీరు బీకం సింగ్ తెలిపారు. గతేడాది 8నెలల వ్యవధిలో 2,080 సర్వీసులను,గత డిసెంబర్1 నుంచి జూలై 31 వరకు 2,344 సర్వీసులను మంజూరీ చేశామన్నారు. గణాంకాలను పోల్చుకుంటే 12.7శాతంతో 264 సర్వీసులు పెరిగాయన్నారు. విద్యుత్ సర్వీసుల కేటాయింపులను ఆన్‌లైన్ చేయడంతో దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా, జాప్యం కాకుండా చర్యలు తీసుకునే వీలు కలిగిందన్నారు. ఆగ్రికల్చర్ పోర్టల్‌లో వివరాలను చూసుకునే వెలుసుబాటు ఉందన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ -స్టోర్స్ విధానంలో కావాల్సిన విద్యుత్ సామాగ్రిని ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకుంటే అవసరమైన సమయంలో మెటీరియల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. పేపర్‌తో పనిలేకుండా ఆన్‌లైన్ ద్వారా మెటీరియల్స్‌ను పొందే సౌలభ్యంతో విద్యుత్ శాఖకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచామని, వంగిన విద్యుత్ స్తంభాలు, లూస్ లైన్లను సరిచేస్తున్నామన్నారు. విద్యుత్‌శాఖ రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

## వర్గీకరణ వద్దు... ఐక్యతే ముద్దు...

### - ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కొనసాగించాలి

చండ్రుగొండ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):

వర్గీకరణ వద్దని, ఐక్యతే కావాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కొనసాగించాలని మాలమహానాడు మండల బాధ్యుడు ఎలమందల లక్ష్మణ్‌రావు అన్నారు. మండలంలోని అంబేద్కర్ కాలనీలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశంలో అనేక అపరిష్కృత సమస్యలు అలానే ఉన్నాయని, అంటరానితనం కుల వివక్షత ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఉందని, దీనిమీద మాట్లాడని కేంద్ర ప్రభుత్వం ఒక సున్నితమైన అంశాన్ని ఓట్లు కోసం ఎస్సీలలో ఉన్న ఉప కులాల మధ్య చిచ్చు పెట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలను గంపగుప్తగా బహుళ జాతి కంపెనీలకు ప్రపంచ బ్యాంకు అమ్మే ఈ పాలకులు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కొనసాగింపు చేయకుండా వర్గీకరణ అనే బూచి తీసుకురావడం జరిగిందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ని యధావిధిగా కొనసాగించాలని, వర్గీకరణ రాష్ట్ర పరిధిలోకి రాదని, ఇలా చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. అన్నదమ్ముల్లా జీవించే వ్యక్తుల మధ్య గొడవ పెట్టడం భావ్యం కాదని అన్నారు. అదే విధంగా దేశంలో 1200



నుంచి 1400 ఎస్సీ ఉప కులాలు ఉన్నాయని, కొన్ని కులాలు వ్యతిరేకించే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు తీర్పు చెల్లదని అన్నారు. ఈ వర్గీకరణ తీర్పు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల నాయకులు బడుగు శంకర్, తలారి నాగరాజు, దాసరిబాబు, బడుగు రాములు, గణేష్, పోతురాజు జారారావు, రాయి రాజా, బేటి వంశీకృష్ణ, గణేష్, బడుగు కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన పెరగాలి



కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు3 - (ప్రభాతవార్త):

భూగర్భంలో నీటినిల్వలను పెంచే ఇంకుడు గుంతల నిర్మాణంపై మరింత అవగాహన పెరగాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చుంచుపల్లి మండలం, నందాతండాలో ఇంకుడు గుంతల నిర్మాణంలో వినియోగించే ఒరల తయారి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు విస్తారంగా కురుస్తోన్న వర్షాలకు రోడ్ల వెంబడి వస్తోన్న వరద నీటితో వాహనాలు, పాదచారులకు ఇబ్బందులు పెరుగుతున్నాయన్నారు. సమస్య నియంత్రణకు ఇళ్లు, కాలనీల్లో ఇంకుడు గుంతలను నిర్మించాలని సూచించారు. నిర్మాణాల్లో వినియోగించే ఒరల డిజైన్లు, ధరలను దుకాణదారుల నుంచి తెలుసుకున్నారు. డిజైన్లలో కొన్ని మార్పులను సూచించి నమూనాగా తయారు చేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఏపీఓ ఈజీఎస్ రఘుపతి, ఈసీ నాగరాజు పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, భూమిక, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలాశాఖ పథకాలు సద్వినియోగం చేసుకోండి

చండ్రుగొండ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి కోరారు. చండ్రుగొండ మండలం రావికంపాడు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంపై జరిగిన అవగామన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్యాంకులతో సమానంగా తపాలాశాఖ ఎన్నో



రకాల సేవలను అందిస్తుందని అన్నారు. ప్రతీ కుటుంబం పొదుపు ఖాతా ప్రారంభించాలన్నారు. ఆడపిల్లలకు ఉపయోగపడేలా సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కువ బోనస్ అందిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రవేశపెట్టిన గ్రామీణ జీవిత బీమా పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెయిల్‌వోర్సీళ్ల సత్యనారాయణ, రాజేందర్, విజయ్, గ్రామ పెద్దలు బోగనబోయిన కోటేశ్వరరావు, రుక్మిణి, రాములు, యూపీఎస్, పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రమణ, శ్రీను, గణేష్, ఏఎన్ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మద్దుకూరులో వైద్య శిబిరం

చండ్రుగొండ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):



మండలంలోని మద్దుకూరు గ్రామంలో ఎర్రగుంట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ ప్రియాంక రోగులను పరీక్షించి వైద్య పరీక్షలు చేయించారు. అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, సుశీల, రాందాసు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్‌లకు గడువు పొడిగింపు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు2 - (ప్రభాతవార్త):

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో ఆవిష్కరణల దరఖాస్తులను అందజేయడానికి గడువు తేదీని పెంచినట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఈనెల 10లోగా ఔత్సాహికులు దరఖాస్తులను అందజేయాలన్నారు. గత ఆరేళ్లుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, వినూత్న ఆవిష్కరణలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయరంగ, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల విభాగాల్లో ఆవిష్కరణల దరఖాస్తులను అందించవచ్చన్నారు. ఆవిష్కరణపై రెండు నిమిషాల నిడివి కలిగిన వీడియోను, నాలుగు ఫోటోలు, ఆరు వాక్యాలు, వ్యక్తిగత వివరాలతో ఔత్సాహికులు 9100 678 543 నంబర్లకు వివరాలను అందజేయాలన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులకు సన్మానం

చండ్రుగొండ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):

మండలంలోని వివిధ పంచాయతీల్లో కార్యదర్శులుగా పనిచేస్తూ బదిలీ అయిన వారికి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, కిరణ్, శైలజ, ప్రసాద్, రమేష్, బాబులాల్‌ను శాలువలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎంపీవోలు తులసీరాం, ఖాన్ పాల్గొన్నారు.

## 12న ఐటీఐల్లో తక్షణ ప్రవేశాలు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు2 - (ప్రభాతవార్త):

ఐటీఐల్లో ఈనెల 12న తక్షణ ప్రవేశాల (స్పాట్ అడ్మిషన్ల)కు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కొత్తగూడెం ఐటీఐ ప్రిన్సిపల్ రమేశ్ తెలిపారు. అర్హతలు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 12వతేదీ ఉదయం 10గంటల వరకు వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్లకు ఐటీఐ.తెలంగాణ.గో.ఇన్ వెబ్‌సైట్‌ను వీక్షించాలన్నారు.

# పెనగడప పీహెచ్‌సీని సందర్శించిన రాష్ట్ర సర్వేలైన్స్ బృందం



కొత్తగూడెం, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):
వర్షాకాలం సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తుగా తీసుకుంటున్న చర్యలు, ప్రణాళికలను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వేలైన్స్ ప్రోగ్రాంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫాంలో నమోదు అవుతున్న వివిధ రకాలైన వ్యాధులను పరిశీలించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎపిడిమియలగిస్ట్ మోహన్ కురువ, స్టేట్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ రాజీవ్ ఆనంద్, మైక్రోబయాలజిస్టు, జిల్లా ఎపిడిమియాలజిస్టు ఇమ్మాన్యుల్, పెనగడప వైద్యాధికారి డాక్టర్ నేహా, సిబ్బంది పాల్గొన్నారు. పెనగడవ, యూపీహెచ్‌సీ రామవరం, సఫాయిబస్తీ, పాత కొత్తగూడెం, వివిధ ఉపకేంద్రాలను సందర్శించిన తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్‌ని కలిసి అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకునే జాగ్రత్తలు గురించి చర్చించారు.

## పాహణీలపై ఇచ్చిన ఋణాలను మాఫీచేయాలి



ఆళ్ళపల్లి ఆగస్టు02 (ప్రభాతవార్త):
రైతులకు పాహణీలపై ఇచ్చిన ఋణాలను మాపిచేయాలని బీఆర్ఎస్‌పార్టీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి.సీపిఐ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య అన్నారు.బుదవారం మండల పరిదిలో రైతులతో కలిసి స్థానిక తాశీల్దార్ శకుంతలకి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఆన్‌లైన్ పద్దతి లేని రోజులలో పట్టాభూములు లేని రైతులు గిరజనేతర్లకు భూములు ఉన్న ఆ భూముల పై పట్టాలు లేకపోవడంతో ఉన్న భూములపై రెవిన్యూ విఆర్‌ఓలతో మ్యానువల్ పద్దతిలో పాహణీలు ఇచ్చేవారని వాటి ఆధారంగా బ్యాంకులలో ఋణాలను మంజూరు చేశారని వారన్నారు.ఆన్‌లైన్ ధరణి వచ్చాక భూమి పట్టాలు ఉన్న వారికే ఋణాలను మంజూరు చేయడంతో పాహణీలపై ఇచ్చిన ఋణాలను గత ప్రభుత్వం మాపి చేసిందని అన్నారు.పాహణీలపై మంజూరు చేసిన ఋణాలను ఇంకా మిగిలి ఉన్న ఋణాలను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు పాహణీలపై ఇచ్చిన ఋణాలను పూర్తిగా మాపి చేయాలని పట్టాల పై ఇచ్చే ఋణమాపీలు కూడ ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ప్రతిరైతుకి ఋణమాపీ చేయాలని జిల్లా కలెక్టర్ మంత్రులు స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుక వెళ్ళాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు ఎస్కె రహీం యాసరపు బాబు రైతులు పాల్గొన్నారు.

## చాతకొండ హైస్కూల్‌లో వనమహోత్సవం



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):
మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. 150 రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణయ్య, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, అసిస్టెంట్ కమాండెంట్ అబ్దుల్ రషీద్, ఆర్ఐలు రాంబ్రహ్మం, జి.రామారావు, ఉదయ్‌లు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం, మేదరబస్తీ సెక్టార్1 అంగన్‌వాడీ సెంటర్‌లో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలను ర్యాలీగా ప్రారంభించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యకరమని వారి ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతీ ఒక్క తల్లులు కూడా డబ్బాపాలను వీడి పిల్లలకు తల్లిపాలు పాటినంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీదేవి, శివకుమారి, రాజ్యలక్ష్మీ, ఏఎన్ఎం అనురాధ, ఆశా వర్కర్లు ప్రశాంతి, వార్డు ప్రజలు సర్వేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాణ్యతలేని జేవీఆర్‌వోసీ నిర్మాణంపై విచారణ జరిపించాలి

రుద్రంపూర్, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):



కోట్లు మింగిన సమంత కంపెనీ నాణ్యతలేని నిర్మాణాలు చేపట్టిందని కనీసం రెండేళ్ళ కూడా రాకముందే నిర్మాణాలలో పగుళ్ళు ఏర్పడి కూలడానికి సిద్దంగా ఉన్నాయని తక్షణమే సమంత కంపెనీ చేపట్టే నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టీయూసీ నాయకులు సత్తుపల్లి జేవీఆర్‌వోసీ సీహెచ్‌పీలో ఐఎన్‌టీయూసీ యూనియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జేవీఆర్‌వోసీ సీహెచ్‌పీ ప్లాంట్‌ను సందర్శించారు. 400 కోట్ల బడ్జెట్‌తో కోల్‌ట్రాన్స్ పోర్టు రవాణా నిమిత్తం నూతనంగా నిర్మించిన కోల్ బంకర్స్ రెండేళ్లకే పగుళ్లు ఏర్పడి కుంగిపోవడంపై నిర్ఘాంతపోయారు. కోల్‌స్టోరేజ్ 24 వేల టన్నులు కెపాసిటీగా నిర్మించడం జరిగిందని, రెండో బంకర్ పగుళ్ళు ఏర్పడి కుంగిపోవడం జరిగిందని అన్నారు. కోల్ స్టోరేజ్ రెండో బంకర్, లిప్టు నాణ్యతపైన తగు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో తీగల క్రాంతి కుమార్, నాగప్రకాష్, నాగేశ్వరరావు, రామారావు, బాలాజీ, కుమార్, నాగయ్య, నాగేంద్ర, రాజారం, సతీష్, నగేష్, నరసింహా, శివ, ఈశ్వర్, పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కోటి, పొట్టి కిరణ్, చంద్రమౌళి, రత్నాకర్, జనగాం శ్రీను, జగన్నాథరావు, రవిచంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్‌బాబు మృతికి పువ్వాడ నివాళి



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):
పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు నివాళులర్పించారు. పట్టణంలోని వట్టికొండ స్వగృహంలో మృతదేహంపై ఎర్రజెండాను, పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. పువ్వాడ మాట్లాడుతూ... వామపక్ష ఉద్యమ సహచరుడిగా సుదీర్ఘకాలం కలిసి పనిచేశామని, వామపక్ష భావాలతో పేద, బడుగు, బలహీన వర్గాల పక్షం వహించి అనేక పోరాటాలకు సురేష్‌బాబు నాయకత్వం వహించారని, న్యాయవాదిగా పేదల పక్షం వహించి వారికి న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. నేటితరం న్యాయవాదులకు సురేష్‌బాబు మార్గదర్శకుడని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతిని సురేష్‌బాబు మృతి పట్లసంతాపాన్ని ప్రకటించారు. పువ్వాడ వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, నేరెళ్ల రమేష్, దాసరి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# సురేష్‌బాబు మృతదేహాన్ని సందర్శించిన జిల్లా జడ్జి పాటిల్ వసంత్



కొత్తగూడెం లీగల్, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):
జిల్లాలోని ప్రముఖ సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు మృతదేహాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సందర్శించి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.సాయిశ్రీ, మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రావి విజయ్ కుమార్, వెలగల నాగిరెడ్డి, ఏజీపీ పలివెల గణేష్‌బాబు, రమేష్‌కుమార్ మక్కడ్, పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, పలివెల సాంబశివరావు, ఉదయభాస్కర్‌రావు, జలసూత్రం శివరాంప్రసాదరావులు ఉన్నారు.

## సీపీఐ సీనియర్ నేత పువ్వాడకు ఘన సన్మానం



కొత్తగూడెం, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):
సుదీర్ఘకాలం తర్వాత సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌కు వచ్చిన సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావును సీపీఐ, ప్రజాసంఘాల శ్రేణులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. శాలువలు కప్పి సత్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సమితి, పలువురు కౌన్సిలర్లు, లాయర్లు అసోసియేషన్ తరపున సత్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... సీపీఐ జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకుడిగా ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ గా పార్టీకి, ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పువ్వాడ ఆదర్శంగా, కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భాగం మాధవరావు, పోగుల కోటేశ్వరరావు, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, నేరెళ్ల రమేష్,దాసరి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై రమణారెడ్డి, లగడపాటి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):



మండలంలోని లోతువాగుపంచాయతీలో ఉన్న జాతీయ రహదారిపై మూడు రోజుల నుంచి మతిస్థిమితం సరిగా లేని వృద్ద మహిళ రోడ్డుపై ఉండటాన్ని స్థానికులు గమనించి లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డికి సమాచారం అందించారు. సీపీఐ పార్టీ స్థానిక నాయకులు లగడపాటి రమేష్‌కు సమాచారాన్ని అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని నడవలేని స్థితిలో ఉన్న మహిళను 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఎస్సై రమణారెడ్డి, లగడపాటి రమేష్‌లు చేర్పించారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం



**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్దానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ శుక్రవారం అన్నారు.తీర్పును స్వాగతిస్తూ ఆనందోత్సాహంతో కామేపల్లి మండలం కొత్త లింగాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోసంబురాలు, పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ....ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్దానం తుది తీర్పునిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 నుండి 2004 నేటి వరకు ఈ ఉద్యమాన్ని అనేక ఒడిదుడుకులు అవమానాలు నిందలు ఆరోపణలు వెన్నుపోటులను ఎదుర్కొని ఈ దేశ చరిత్రలో సుదీర్ఘంగా సామాజిక ఉద్యమంగా 30ఏళ్ళ నుండి బలమైన పట్టుదలతో లక్ష్యం వైపు ప్రయాణం చేస్తూ సమర్దంతమైన నాయకత్వం కలిగిన మందకృష్ణ మాదిగ నిరంతరం జాతి పోరాటాన్ని ముందుకు నడిపి శ్రమించారని ఆయన కృషి ఫలితం ఈ ఉద్యమంలో 30 ఏళ్ళ నుంచి ఆయనను నమ్ముకొని నడిచిన ఉద్యమకారులది మాదిగ జాతి ప్రజలందరికి ఇది అంకితమని తెలిపారు.ధర్మంపై ఆధర్మం ఏనాడైనా ఓడిపోక తప్పదని సుప్రీంకోర్డు ఇచ్చిన తీర్పే నిదర్శనమని యావత్ సమాజానికి గుర్తు చేస్తున్నాం అన్నారు.ఇదే సందర్భంలో మండల కేంద్రంగా ఎమ్మార్పీఎస్ ఏ పిలుపునిచ్చానావెన్నంటి నడిచి ఎన్ని కష్టాలు బాధలు ఇబ్బందులు అయినా నమ్ముకున్న లక్ష్యం వర్గీకరణ సాధించేంతవరకు మొక్కవోని దీక్షతో నడిచినటువంటి సీనియర్ ఉద్యమ కారులతో పాటు ఇప్పుడున్న యువనాయకత్వంకు ప్రతి ఒక్కరికి ఎమ్మార్పీఎస్ కమిటీ పక్షాన ఉద్యమాభి వందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మామిడాల మోహన్‌రావు మాదిగ,గుండ్ల ఆనందరావు మాదిగ, నాయకులు పగిడిపల్లి కాటయ్య మాదిగ, గుండ్ల చిరంజీవి మాదిగ, మంద రవి మాదిగ, గుండ్ల మన్మధరావు మాదిగ, గుండ్ల రమేష్ మాదిగ, ఉపేంద్ర మాదిగ, రాంబాబు మాదిగ, ప్రభాకర్ మాదిగ, విద్యార్థులు, యువత, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**సత్తుపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు కిష్టారం గ్రామంలోని మదర్‌థెరిస్సా కాలనీ హైస్కూల్ నందు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాలను సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలను కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి నర్సింహారావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుత వర్షాకాలం దృష్ట్యా సీజనల్‌లో ఏర్పడే వివిధ రకాల జ్వరాలు మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్, తదిరత వైరల్ ఫీవర్స్‌పట్ల ముందు జాగ్రత్తగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.కిష్టారం గ్రామంతో పాటు పలు కాలనీలకు చెందిన ప్రజలు ఈ వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సంద్భంగా సింగరేణి సంస్థ అందజేసే ఉచిత మందులను వైద్యులు అందజేసి ముందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరానికి సింగరేణజ వైద్యాధికారి డా. నర్సింహారావు, వైద్యురాలు డా. శిరీషలు శిబిరానికి వచ్చిన దాదాపు 135 మందికి వైద్య ప రీక్షలు నిర్వహించి వివిధ రకాల మందులను వారికి ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టారం, జేవీఆర్ ప్రాజెక్టుల వెల్ఫేర్ అధికారులు విజయ్ సందీప్, దేవదాస్, సిహెచ్. ఈశ్వర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆస్థి తగాదాలే పెట్రోల్‌దాడికి కారణం

### -అంగన్‌వాడీపై దాడి కేసులో నిందితుని అరెస్ట్




**మధిర, ఆగస్టు2ప్రభాతవార్త**

ఇటీవలి మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ గుర్రం అరుణకుమారి పై జరిగిన పెట్రోల్‌దాడి వారి కుటుంబానికి చెందిన ఆస్థి తగాదాల కారణంగానే జరిగిందని మధిర సిఐ డి.మధు తెలిపారు. శుక్రవారం మధిరరూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ లక్ష్మీభార్గవితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో అదుపులోకి తీసుకున్న నిందితుడు గుర్రం సాయికుమార్(24)ని ముందు వివరాలు వెల్లడించారు. దెందుకూరు గ్రామానికి చెందని గుర్రంప్రకాశరావు కుటుంబానికి గతంలో నుండే ఆస్థి తగాదాలున్నాయని, ఆయన చిన్న కుమారునికి పొలంపంచి ఇవ్వకపోవడంతో అతని కుమారుడైన నిందితుడు సాయికుమార్ తమకు పంచాల్సిన పొలం విషయంలో తాతతో పలుమార్లు అడగడం, వివాదాలు పెట్టుకోవడం జరిగాయని తెలిపారు. ఈ వివాదానికి కారణం తమ

## సత్తుపల్లి ఐసిడిఎస్ పీవోగా కనకదుర్గ

**సత్తుపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త :**



సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణిగా ఎన్. కనకదుర్గను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు అధికారిణిగా శుక్రవారం కనకదుర్గ బాద్యతలు స్వీకకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రాజెక్టు అధికారిణిగా పని చేసిన కొండమ్మ ఇటీవల పదవీ విరమణ పొందడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. జిల్లాలోని తిరుమలాయపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణిగా పని చేస్తునన కనకదుర్గను సత్తుపల్లి ప్రాజెక్టు అధికారిణిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కనకదుర్గ శుక్రవారం ప్రభాత వార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం తల్లి, పిల్లల సంరక్షణ కోసం అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోకి తల్లులందరికీ అందే విధంగా సంబంధిత సూపర్‌వైజర్లు, టీచర్ల సహకారంతో పౌష్టికాహారం అందే విధంగా కృషి చేస్తామని ఆమె అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్న ఆహార పదార్ధాలను ఆయా కేంద్రాల పరిధిలోని తల్లులు, పిల్లలు, గర్భిణులు, బాలికలకు అందే విధంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయంతో కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ టీచర్లను పీవో కనకదుర్గ కోరారు. సత్తుపల్లి ప్రాజెక్టులో పని చేస్తున్న గంగారం సర్కిల్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, వెంకటాపురం సర్కిల్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, కల్లూరు ప్రాజెక్టుకు బధిలీ అయ్యారు. వీరి స్థానంలో చంద్రుగొండ ప్రాజెక్టు నుండి సూపర్ వైజర్లు గంగాజలం, వసంతరాణిలు పధవీపై సత్తుపల్లి ప్రాజెక్టుకు బధిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

## రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**రుద్రంపూర్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:**



రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్‌లో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... చీకటి సూర్యుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న కార్మిక పక్ష పాతి అని కార్మికుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యంతో అనేక అగ్రిమెంట్లు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకటేష్, తిరుపతి, గణేష్, డేవీడ్ రాజు, మీసాల మురళీ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**బోనకల్, ఆగస్టు 02, ప్రభాతవార్త**

బోనకల్ -1 సెక్టార్‌లో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వరనయంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ తల్లిపాల వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బాపాలు, పోతపాటు పట్టించడం వల్ల శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లిబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలల తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు, తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, బోనకల్ పంచాయతీ కార్యదర్శి డి.కిరణ్, ఎఎన్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు బాబు, అంగన్‌వాడీ టీచర్లు శిరీష, రమాదేవి, నాగమణి, ఆయాలు, ఆశాలు దుర్గ, లీల, పలువురు గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి

**బోనకల్, ఆగస్టు 02, ప్రభాతవార్త**



కలెక్టర్ ఆదేశాల మేరకు బోనకల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నట్టు ఎ.పున్నంచందర్ తెలిపారు. ప్రజా సమస్యలపై దరఖాస్తులు స్వీకరించే ప్రజావాణి ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనే ఫిర్యాదును తక్షణమే పరిష్కరించే అవకాశం కలుగుతుందని, పరిష్కరించేందుకు సమయం పట్టే వాటిపై ఫిర్యాదుదారులకు తక్షణమే సమాచారం ఇవ్వబడుతుందన్నారు. స్వీకరించిన ఫిర్యాదులను సాయంత్రం 6 గంటలలోపు ఆన్‌లైన్ చేయబడతాయని తెలిపారు. ఫిర్యాదును పరిష్కరించడానికి గరిష్టంగా వారం రోజుల సమయం ఉంటుందన్నారు.

## గౌతంపూర్ పంచాయతీలో పారిశుధ్య పనులు

**రుద్రంపూర్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. పంచాయతీలోని మిలీనియం కాలనీ రెండేళ్ల బాబుకు డెంగ్యూ కేసు నమోదు కావడంతో ఆ పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. దోమలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు. బ్లీచింగ్ చల్లించారు. పంచాయతీ కార్మికులు, సింగరేణి పారిశుధ్య కార్మికులు అందరూ కలిసి ప్రత్యేక పారిశుధ్య పనులు చేశారు. ఏఎన్ఎం మణి, ఆశాలు వెంకటలక్ష్మీలు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఖమ్మం జిల్లాకు వైద్య కళాశాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**రఘునాథపాలెంలో 35ఎకరాల ప్రభుత్వ భూమి**

**త్వరలో నిర్మాణ పనులకు శ్రీకారం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు**

**రాష్ట్ర క్యాబినేట్ ఆమోదిస్తూ నిర్ణయం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**





**రఘునాథపాలెం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినేట్ సమీక్ష సమావేశంలో ఖమ్మం జిల్లాకు వైద్య కళాశాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ఇస్తూ క్యాబినేట్ ఆమోదం అనంతరం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. శుక్రవారం ఉన్నతాధికారులతో వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించిన విధి విధానాలు మార్గదర్శకాలపై సమీక్షించారు. ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ,సహకార,చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. మంత్రి నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెంలో 35ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో గత కొంతకాలంగా భూమి ఎంపికలో జాప్యం జరిగినప్పటికి ముందస్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చివరకు రఘునాథపాలెంలో నిర్మించాలని ఓ కొలిక్కి రావడంతో ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. వైద్య కళాశాల నిర్మాణం దాని అనుబంధంగా ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య, విద్యార్థి బోదనేతర సిబ్బందికి వసతి గృహాలు నిర్మించడానికి అధికారులు అనువైన స్థలాన్ని గతంలో సర్వేలు నిర్వహించడం జరిగింది. గత ప్రభుత్వ హాయంలో ప్రతిపాదించిన ఖమ్మంలోని పాత కలెక్టరేట్ ప్రాంతం భవిష్యత్ అవసరాల కోసం అనుగుణంగా లేదని భావించిన మంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నగరంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ అనుకూలంగా లేకపోవడంతో కూతవేటు దూరంలో ఉన్న రఘునాథపాలెంలో సువిశాలమైన ప్రభుత్వ స్థలం కేటాయించడానికి సీఎం చొరవ తీసుకొని ఆమోదం తెలపడంతో మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు అధికారుల యంత్రాంగం కళాశాల భవనాలకు వసతి గృహాలకు తుదిరూపం ఇవ్వడం జరిగింది. అధునాతన సౌకర్యాలతో అన్ని భవనాల నిర్మాణాలు సత్వరమే చేపట్టి రాబోవు విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ఇంద్రకీలాద్రిలో కొలువైన అమ్మవారికి పవిత్రసారె సమర్పించిన భద్రాద్రి దేవస్థానం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

ఇంద్రకీలాద్రిలోని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువై ఉన్న దుర్గమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం తరుపున పవిత్ర సారెను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అధికారులు అందజేశారు. ఇంద్రకీలాద్రిలోని దేవస్థానం ఆవరణం చేరుకున్న భద్రాద్రి దేవస్థానం యంత్రాంగానికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం అందజేశారు. దుర్గాగుడి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.ఎస్.రామారావు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.


# రాజకీయాలకే నా జీవితం అంకితం

**- నా తండ్రి చూపిన బాటలోనే పయనిస్తా**

**- ఘనంగా 'కోనేరు చిన్ని' జన్మదిన వేడుకలు**

**- పార్టీలకు అతీతంగా తరలివచ్చిన అభిమానులు**

**- జిల్లా వ్యాప్తంగా కోనేరు కేక్ కటింగ్ - అన్నదానం**



**కొత్తగూడెం, ఆగస్టు 2 - ప్రభాతవార్త:**

"రాజకీయాలకే నా జీవితం అంకితం... నా తండ్రి చూపిన మార్గంలోనే పయనిస్తానని.. నా తండ్రి మంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు పాల్వంచ పట్టణం, మండలంలో, సుజాతనగర్‌లో కోనేరు చిన్ని జన్మదిన సంబురాలు అంబరాన్నంటాయి. పార్టీలకు అతీతంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొని ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పించి తన తండ్రి కోనేరు నాగేశ్వరరావు అని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు మాట్లాడుతూ... కోనేరుకుటుంబం అంటే అభివృద్ధికి , మంచితనానికి మారుపేరని అన్నారు. కోనేరు చిన్ని తండ్రి కోనేరు నాగేశ్వరరావు మంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. రాజకీయంలో మంచి అనుభవం ఉన్న చిన్నికి కాంగ్రెస్ పార్టీ మంచి గౌరవం ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. అందరి మంచి కోరుకునే వ్యక్తి మన కోనేరు చిన్ని అని, ఆయనకు పార్టీలో ఖచ్చితంగా నామినేటెడ్ పదవి లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ముందుగా శ్రీనగర్‌కాలనీలోని తన నివాసంలో వేడుకలు జరుపుకున్నారు. ఉదయం 9 గంటలకు పాల్వంచ మండలం జగన్నాథపురంలో పెద్దమ్మతల్లి గుడిలో ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం పాల్వంచ బస్టాండ్ సెంటర్‌లో ఆటో యూనియన్ సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో కోనేరు చిన్ని కేక్ కట్ చేశారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కోనేరు అభిమానులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానం చేశారు. తర్వాత పాల్వంచ బస్టాండ్ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుజాతనగర్ మండల కేంద్రంలో, పాల్వంచలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి కృష్ణ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, పీసీసీ మెంబర్ నాగ సీతారాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, జెడ్పీటీసీలు బరపటి వాసుదేవరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, పాల్వంచ రూరల్ అధ్యక్షుడు వెంకన్న, తూము చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే అమృతం

**-పోతపాలతో అనారోగ్య సమస్యలు**

**-వారం రోజుల పాటు అవగాహనా సదస్సులు**

**-మండలంలో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

అమ్మపాలు అమృతం .. నవ జాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. ప్రకృతి సిద్ధంగా అభించే పాలు బిడ్డకుఎంతో మేలు చేస్తాయి. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహాలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలి. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయి. పోత పాలతో పలు అనారోగ్య సమస్యలురానున్నాయి. మండలంలో గురువారం నుంచి వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవుతాయి. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సహాయం చేయాలన్నదే తల్లి పాల వారోత్సవాల ఉద్దేశం ...

**-పోషణ అభియాన్‌లో భాగంగా**

పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలం ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తారు. అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతాను చాటుదాం .. ప్రభుత్వ, ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దాం అనే నినాదాలతో వారోత్సవాలను మొరంపల్లిబంజర ప్రాథమిక ఆరోగ్య నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ప్రమీల మాట్లాడుతూ.. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవానంతరం బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లి పాల ప్రాముఖ్యత, పోషకాహారం మొదలైన వాటిని అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యురాలు లక్ష్మీసాహితి, సూపర్‌వైజర్‌లు సక్కుభాయి, రాజేశ్వరి, ధనలక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. గురువారం గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వారి కుటుంబసభ్యులకు పీహెచ్‌ఎస్‌ఎన్ ఆ ద్వారా తల్లి పాలను ముందస్తుగా ప్రారంభించి బిడ్డకు 6వ నెల వచ్చే వరకు ఇవ్వాల్సిన ఆవశ్కతను గురించి కుటుంబసభ్యులకు అవగాహన కల్పిస్తారు. 2న గ్రామ, మండల స్థాయిల ఆసుపత్రులలో, పీహెచ్‌సీలను సందర్శించి, తల్లి పాల ఆవశ్యకతను గురించే తెలిపే గోడ పత్రికల ద్వారా ప్రచారం చేస్తారు.

**-అన్నప్రాసన, అవగాహన సదస్సులు**

పోషణలోపం ఉన్న పిల్లలున్న గృహాలను సందర్శించి తల్లి పాలు ఇచ్చే విధానం, పోషకాహారం అందించే విధానం, కుటుంబసభ్యుల పాత్రపై, వ్యక్తిగత పరిశుభ్రతపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పిస్తారు. 7న స్వయం సహాయక బృందాల సభ్యుల సహాయంతో పిల్లల మహిళల శ్రేయస్సుకై వారోత్సవాలలోని అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రతులను ప్రదర్శిస్తారు. అంగన్‌వాడీ కేంద్రం, సబ్ సెంటర్‌లో సమావేశంలో నిర్వహిస్తారు. ఈ నెల 3న గ్రామ, వార్డు స్థాయిలో చిన్నారులకు అన్నప్రాసనలు నిర్వహిస్తారు. 2 సంవత్సరాల వరకు తల్లి పాలను కొనసాగించడం తల్లిదండ్రులకు అవగాహణ కల్పిస్తారు. 5,6న గృహ సందర్శనల ద్వారా 6 నుంచి 24 నెలల వయస్సు పిల్లలున్న గృహాలు, 6 నెలల లోపు పిల్లలున్న కాంప్లీమెంటరీ ఫీడింగ్ ప్రారంభించిన తల్లులకు పలు సూచనలు చేస్తారు.

**-తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి**

**-సీడీపీవో ప్రమీలా**

గురువారం నుంచి 7వ తేదీ వరకు మండలంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తామని సీడీపీవో ప్రమీల అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహించి, ర్యాలీలు నిర్వహించి గర్భిణీలు, బాలింతల పోషణ ఆహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





**ఆగస్టు 5 నుంచి 9 వరకు**
**5రోజులు ప్రత్యేక కార్యక్రమాలు**
**అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్**

**కార్పొరేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం పట్టణాల్లో పారిశుద్ధ్య, పచ్చదనం పెంచడం గురించి స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో ఆగస్టు 5 నుంచి 9వరకు 5రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడునని అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ ప్రజలందరూ మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాల్లో నీరు ఆగకుండా చూసుకోవడం దోమల ఇంటి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్లాస్టిక్ బాటిల్‌ని గాజు పెంకుల్ని, కూలర్లు, కుండలు, ట్యూబులు టైర్లు, డబ్బాలు ఆగినటువంటి నీరుని తీసివేయటంలాంటి కార్యక్రమాలు చేపట్టి దోమల ప్రబలకుండా చూసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. డివిజన్ ప్రజలు స్వచ్ఛదంగా శ్రమదానం కార్యక్రమం చేపట్టి ఈ కార్యక్రమం ద్వారా మొక్కలు పెట్టడం వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీరు ఆగకుండా తమ ప్రదేశాల్లో ఇంకుడు గుంటలు తీసుకోవడం వర్షపు నీటిని వృదా పోనియకుండా ఆ ఇంకుడు గుంటలో పోయేలా చర్యలు చేపట్టడం మీ ప్రదేశాల్లో నీరు కాలువలోకి పోకుండా బయటకి పోతున్న యెడల అట్టి నీటిని ఇంకుడు గుంటలోకి లేక కాలువలోకి పోయేలా చర్యలు చేపట్టడం మీ ఇంటి పరిసరాల్లో గుంటలో ఉన్న ఎడల వాటిని బూచటం ఖాళీ ప్లాట్స్ లో పిచ్చి మొక్కలు ఉంటే వాటిని తొలగించడం లాంటి కార్యక్రమాన్ని చేపట్టి తమ పరిసరాన్ని పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచుకుంటూ ప్రజలు తమ జీవన ప్రయాణాలను మరింత మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ఈఈ, ఏసిపి స్పెషల్ ఆఫీసర్‌తో శానిటరి ఎస్సైలతో జవాన్లతో మీటింగ్ ఏర్పాటు చేసి ఈ 5రోజులు జరగబోయే పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రభుత్వ కార్యాలయమా...! పాడుబడ్డ భవనమా

**రఘునాథపాలెం,ఆగస్టు 2, ప్రభాతవార్త:**
ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు అశ్రద్దో నిర్లక్ష్యమో ఇందుకు నిదర్శనం. సాక్షాత్తు మండల పరిషత్ కాంప్లెక్స్ సముదాయంలో ఉన్నటువంటి మండల వనరుల కేంద్రం(స్వేచ్ఛ, మండల మహిళ పరస్పర సహకార పొదుపు సంఘాల సమాఖ్య) ఈ భవనంలో నడుస్తోంది. ఈ భవనం చుట్టూ అడవిని తలపిస్తూ ముందుభాగం సైతం చెట్లు పెరిగి అపరిశుభ్రంగా ఉంది. ప్రతి నిత్యం భవనాన్ని సందర్శించే మండలంలోని గ్రామ దీపికలు, మండల సమాఖ్య సభ్యులు సైతం ఈ భవనం దుస్థితిపై దృష్టి సారించకపోవడం శోచనీయం. భవనం ముందు భాగంలో చెత్త చెదారంతో నిండిపోయి పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. భవనం పాకురుబట్టి ప్రజలకు కనీసం మండల వనరుల కేంద్రం వ్రాసి ఉన్న అక్షరాలు సైతం కనిపించడం లేదు. ఇది ప్రభుత్వ కార్యాలయామా పాడుబడ్డ భవనమా అన్న సందేహాలు వ్యక్తం చేస్తూ ప్రజలు వాపోతున్నారు.

# వర్గీకరణపై కేసీఆర్ హయాంలోనే అసెంబ్లీ తీర్మానం

**సుప్రీం తీర్పును వెంటనే అమలు చేయాలి**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఈ తీర్పును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. నవంబర్ 29, 2014 ఎస్సీ వర్గీకరణ చేయాలని, నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసెంబ్లీలో తీర్మానం చేసి, ఎస్సీ వర్గీకరణ చేయాలని కేంద్రానికి పంపినట్లు నామ తెలిపారు. అయితే ఆ తీర్మానం పైన కేంద్రం స్పందించలేదు అని తెలిపారు. నాడు కెసిఆర్ ప్రధానమంత్రి గారికి అనేక లేఖలు కూడా రాశారని నామ పేర్కొన్నారు. కాగా 17వ లోక్‌సభలో తాను ఎంపీగా ఉన్న సమయంలో విభజన హామీలు నెరవేర్చాలని, వెనుకబడిన కులాల జనగణన, బిసిలకు కేంద్రంతో మంత్రిత్వశాఖ ఏర్పాటు, ఎస్సీ వర్గీకరణ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్స్ పెంపుదల కోసం పోరాటం చేశామన్నారు. వర్గీకరణతో వారి జనాభా ప్రకారం చట్టబద్ధమైన ప్రయోజనాలు అందేలా పోరాడాం అన్నారు. అయినప్పటికి కేంద్రం స్పందించకపోవడంతో అందుకు నిరసనగా ఉభయ సభల్లో ఎంపీలు వాకౌట్ చేయడంతో పాటు పార్లమెంట్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మేము నిరసన వ్యక్తం చేశామని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణపై సమాజంలో సమాన త్వాన్ని తీసుకువస్తుందని, న్యాయం సాధ్య మవుతుందని ఆశిస్తున్నామని నామ తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్తు కోసం శాశ్వత చర్యలు

**డిప్యూటీ సీఎం చేతుల మీదుగా నేడు పమ్మి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయానికి మరింత నాణ్యమైన నిరంతర విద్యుత్తు సరఫరాను అందించే క్రమంలో భాగంగా ఖమ్మం సర్కిల్ నేడు రోజున 132/33కెవి పమ్మి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా జరుగుతుంది. రూ.21.67కోట్ల ఖర్చుతో 132/33కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సబ్ స్టేషన్ ద్వారా ముదిగొండ, కొండపల్లి మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయ పంపుసెట్లకు నిరంతర విద్యుత్తును అందించడం జరుగుతుంది. ఈ 132/33కెవి పమ్మి సబ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే పమ్మి, కొండపల్లి, ముజ్జుగూడెం, కమలాపురం, భానువురం, వల్లభి, లక్ష్మివురం, ముదిగొండ 33/11కెవి సబ్ స్టేషన్లకు వాటికి సంబంధించిన గ్రామాల గృహ, గృహేతర అవసరాలకు రైతులకు పరిశ్రమలకు నిరంతర నాణ్యమైన మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి వీలు కలుగుతుంది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**క్రైంఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త:**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలతో మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు పి.రమాకాంత్ ఎస్సై, పివివి.సత్యనారాయణ ఎస్సై, ఎన్.నాంచరయ్య ఆర్ఎస్సై, డి.సుబ్బారావు ఏఆర్ఎస్సై,బి.ప్రభాకర్ ఏఆర్ఎస్సై, సిహెచ్.నాగేశ్వరరావు ఏఎస్సై, పి.జనార్దన్‌రావు హెచ్‌సిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి నరేష్‌కుమార్, ఏఆర్ ఏసిపి సుశీల్‌సింగ్, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల ఉద్యమానికి సుప్రీం చారిత్రాత్మక తీర్పు

**వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షనీయం**
**మందకృష్ణ మాదిగ రేవంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు**
**తెలంగాణలో మాదిగలకు దామాషా ప్రకారం 11.2శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి**

**ఖమ్మం, ఆగస్టు 2,ప్రభాతవార్త:**



మూడు దశాబ్దాల ఉద్యమానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, ఎస్సీలోని 59ఉపకులాల సమగ్రాభివృద్ధికి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన తీర్పు హర్షదాయకమని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మాదిగ రిజర్వేషన్ ఉద్యమ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోట రాంబాబు మాట్లాడుతూ 1994,జులై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ప్రారంభించిన ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు సపోర్ట్ చేస్తూనే ఉందన్నారు. మాదిగల 30ఏండ్ల సుదీర్ఘ దామాషా ప్రకారం మాదిగలకు 11.2శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కొరకు పోరాడిన మాదిగ అమర వీరులకు మాదిగలకు, మద్దతు పలికిన కేంద్ర ప్రభుత్వానికి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతిస్తూ విడుదలయ్యే ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించినందుకు వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొర్రిపల్లి శ్రీనివాస్ మాదిగ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, టిఎస్ ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు ఎల్ వెంకటేశ్వరరావు, నాయకులు ముత్తయ్య, రంజిత్ పాల్గొన్నారు.




# ఐటీఐలో మూడవ విడత ప్రవేశాలకు గడువు పొడగింపు

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్,**

**జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు2:*



జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో మూడవ విడత ప్రవేశాల కొరకు దరఖాస్తుల గడువు పొడగించినట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన శుక్రవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. ఈ నెల 2నుంచి 12 వరకు దరఖాస్తులకు గడువు పొడగించడం జరిగిందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత, ఆసిక్తి కిలిగిన విద్యార్థులు ఈ నెల 12 తేదీ లోపు సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలివిడత, రెండవ విడత దరఖాస్తు చేసుకుని సీటు రానివారు ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 9440206990 కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

# విద్యార్థినులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**ఇ.బయ్యారం ఎస్ఐ రాజ్‌కుమార్**

*పినపాక, ఆగస్టు 02, ప్రభాతవార్త*



విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ ప్రస్తుత సమాజంలో ఉన్నత పౌరులుగా రాణించాలని ఇ.బయ్యారం సబ్‌ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి మినీగురుకులం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలైన ఈవ్‌టీజింగ్, సెల్‌ఫోను ప్రభావంతో కోల్పోతున్న విలువైన సమయం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు వారికి ఇష్టమైన క్రీడలపై చొరవ చూపినట్లయితే క్రీడారంగంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం ఇస్తూ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు ఎల్లపుడు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే వ్యాయామంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఏ సందర్భంలోనైనా ఎటువంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేయాలని, అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో సమస్యలు తలెత్తినపుడు పోలీసు వారి సహాయ సహకారాలు తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లి పాలు శ్రేయస్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు2 :**



మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రి వద్ద, మండలంలోని కూనవరం గ్రామం అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లి పాలు శ్రేయస్కారం అని, పుట్టిన వెంటనే శిశువులకు తల్లి ముర్రుపాలు తాగించాలని తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రామ్మోహన్ దంపతులకు అందించిన వైద్య సేవలపై విచారణ జరపాలి

**-మణుగూరు ఏరియా**

**డీవైసీఎంవో, ఎస్వోటూ జీఎంకు**

**కర్నె బాబురావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రామ్మెహన్ అతని భార్య జోత్స్నరాణి ఇటీవల కారులో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని అస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారని వారి కి అందించిన



వైద్యసేవలపై విచారణ జరపాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబురావు శుక్రవారం సింగరేణి ఏరియా అస్పత్రి డీవైసీఎంవో డాక్టర్ మేరికుమారిని, ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవతా దృక్పదంతో కారు లో జరిగిన అగ్ని ప్రయాదంతో గాయపడి మృతి చెందిన రామ్మహన్ దంపతుల కుటుంబ సభ్యులను సింగరేణి సీఎండీ పరామర్శించి వారికి న్యాయం చేయాలని కోరారు. వారి అందించిన వైద్యసేవలపై పూర్తి విచారణ జరిపించాలని కోరుతూ సీఎండీతో పాటు డైరెక్టర్లకు, సీఎంవోకు వినతి పత్రాలను మెయిల్ ద్వారా పంపినట్లు ఆయన తెలిపారు.

# మందా కృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**మణుగూరు మండల ఎంఎస్‌పీ**

**పార్టీ ఇంఛార్జి బోయిళ్ల**

**నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*

మందా కృష్ణ మాదిగ ఉద్యమ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని, సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని ఎంఎస్‌పీ పార్టీ మణుగూరు మండల ఇంఛార్జి బోయిళ్ల నర్సింహారావు అన్నారు. అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నోఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరసనలు, ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అన్నింటి ఫలితంగా సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు



వచ్చిందన్నారు. తొలుత మణుగూరు మండల ఎంమ్మార్పీఎస్ అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, పున్నం భిక్షపతి, గుడిపూడి కోటేశ్వరరావు, వలసాల వెంకటరామారావు, రుద్రనాగరాజు, ఆవుల నర్సింహారావు, గాండ్ల సురేష్, కనకయ్య, కొంకటి రాజలింగం, బోయిళ్ల వెంకటేశ్వర్లు, బోయ జగన్నాధంకొండయ్య, లక్ష్మీనారాయణ, రవికుమార్, కల్యాణ్‌బాబు, రజిత, దేవి తదితరులు పాల్గొన్నారు.

**– ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బోయిళ్ల రాజు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఏన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ కేసులో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పును వెలువడించిందని అన్నారు. సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని, దశాబ్దాల పోరాటఫలితమే సుప్రీంకోర్టు తీర్పు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియంలో మందా కృష్ణ మాదిగ పాత్ర కీలకమని ఆయన తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ

**విద్యతో పాటు మెరుగైన వసతి**

**సౌకర్యాలు, ఆరోగ్యంపై శ్రద్ధ**

**సిబ్బంది స్థానికంగా ఉండాలి**

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**

**బి.రాహుల్**

*పినపాక, ఆగస్టు 02, ప్రభాతవార్త*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలతో విద్యను బోధించడమే కాకుండా మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తూ వారి ఆరోగ్య స్థితిగతులపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్డు కూరగాయాలు, పాఠశాల ఆవరణం, తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



వర్షాకాలంలో నడుస్తున్న వాతావరణ పరిస్థితుల్లో విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించి మందులు అందించాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్నాన గదులు, మరుగుదొడ్లు ఎప్పటికపుడు శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యుత్ సరఫరా ఇబ్బంది లేకుండా ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు మరమ్మతులు చేయాలని సూచించారు. రాత్రిపూట ఆరుబయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు, పాములు, తేళ్లు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత సీజన్ వాతావరణం బట్టి విద్యార్థులకు అరటిపండ్లే కాకుండా వివిధ రకాల పండ్లు మోనూలో భాగంగా అందించాలని సూచించారు. రాత్రిపూట చదివించడానికి ఉపాధ్యాయులు ఉంటూ వారు స్థానికంగా ఉండాలని విద్యార్థునులకు సంబంధించిన సబెక్టుల్లో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్టు బోధిస్తున్న అంశాలను ఆయన పరిశీలించి విద్యార్థునులకు అర్థమయ్యేలా సబ్జెక్టులను బోధించాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన తీరును ఆయన పరిశీలించి సబ్జెక్టు టీచర్లు పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థినులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేసే హెచ్‌ఎంలు, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు పనిచేసే సిబ్బంది స్థానికంగా ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థినులకు హిందీ, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులలో నైపుణ్యత పూర్తి స్థాయి అవగాహన లేదని విద్యార్థునులకు అర్థమయ్యే పద్ధతిలో సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని అన్నారు. పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ చేస్తూ శుభ్రం చేయించాలని ప్రధానోపాధ్యాయులు ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఆయన ఐదో తరగతి విద్యార్థినులకు గుణకారం, భాగహారం, ఎక్కాల్లో నైపుణ్యతను వారిచేత చెప్పించి బోర్డుపై రాయించి పరిశీలించారు. ఐదో తరగతి పిల్లలకు తప్పని కూడికలు, తీసివేతలు గుణకారాలు, భాగాహారాలు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉదయ్ కిరణ్, భానుప్రియ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థునులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం పాటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ గోదావరి పరివాహక ప్రాంతాలలోని సింగరేణి వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో బస్సు యాత్రను నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జె.రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఏలూరి భవన్‌లో మన్యం మోహన్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 29 నుంచి ఆగష్టు 5వ తేదీ వరకు సింగరేణి ప్రాంతాలలో బొగ్గుగనుల వేలానికి వ్యతిరేకంగా బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి పరిరక్షణ యాత్ర విజయవంతం కోసం ఇల్లెందు మండల కేంద్రంలో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని, సింగరేణి కార్మికుల సొంతింటి కలను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సింగరేణి పర్మినెంట్ ఉద్యోగులకు కోల్‌ఇండియా తరహాలో ఇన్‌కంట్యాక్స్ స్కీంను అమలు చేయాలని తదితర డిమాండ్లపై బస్సు యాత్రను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర భాజపా ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ సింగరేణి సంస్థను దారాదత్తం చేసేందుకు చేస్తున్న కుట్రలను విరమించుకోవలన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలను చేపట్టిన వెంటనే హైదరాబాద్ కేంద్రంగా బొగ్గుగనుల వేలంను చేపట్టారని దానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వినతి పత్రంతో మిన్నకున్నారని ఆరోపించారు. ఆగష్టు 4వ తేదీన ఉదయం 10గంటలకు కొత్తబస్టాండ్ వద్ద బస్సు సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు సంఘటిత, అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, అబ్బాస్, రాజమొగిలి, రామ్‌దాస్, వెంకటమ్మ, సంధ్య, సుల్తానా, మరియా, తాళ్లూరి పద్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసుకోండి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు విషజ్వరాల పీడితులుగా మారుతున్నారని ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి నివారణ చర్యలను చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. శుక్రవారం ఇల్లెందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విషజ్వరాలతో ప్రజలు ప్రాణాలొదులుతున్నా పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం లేదని అన్నారు. వైద్య సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో విషజ్వరాలను అరికట్టేందుకు వెంటనే ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక వైద్యకేంద్రాలలో వైద్యులను నియమించి, గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, గౌని నాగేశ్వర్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తీర్పు మాదిగల చారిత్రాత్మక విజయం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాదిగల చారిత్రాత్మక విజయమని మాదిగ జే.ఏ.సీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణకై మాదిగ జే.ఏ.సీ ఆధ్వర్యంలో డిల్లీ కేంద్రంగా ఉద్యమాన్ని ఉదృతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగ జే.ఏ.సీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేశామన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల శ్రీను, ఇసుకల వెంకన్న, గుండేటి రాజలింగు, మాచర్ల విజయ్, కాకాడి రమేష్, శంకర్, గంటడి విజయ్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో అంబేద్కర్, మంద కృష్ణమాదిగకు ి పాలాభిషేకం చేశారు. శుక్రవారం సంఘం నాయకులు బొమ్మెర నాగేశ్వర్‌రావు, కొండ్రు నారాయణ, బొమ్మెర సత్యం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. అంతే కాకుండా టపాసులను పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాట ఫలితమే సుప్రీం కోర్టు తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుడుందెబ్బ నాయకులు కోటం వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, నరసింహారావు, కాంగ్రెస్ మండల నాయకులు కదీర్, అశోక్, ముత్యంచారి, తెదేపా నాయకులు ఇల్లెందుల నర్సింహారావు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాల్సిందే: చైర్మెన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పురపాలకం పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు పనుల్లో బాధ్యతాయుతంగా ఉండాలని ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించాల్సిందేనని మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. అధికారులకు సైతం సమావేశాన్ని ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపామన్నారు. కార్మికులు సైతం పట్టణంలో ఎక్కడా చెత్తకనబడరాదని పిన్‌పాయింట్ వ్యవస్థ ఎక్కడా కనబడకూడదని అన్నారు. వార్డులలో చెత్తవాహనాలలోనే చెత్తను వేసే విధంగా ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించాలని సూచించారు. పట్టణంలో పిన్‌పాయింట్లు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రజలు సైతం స్వచ్ఛ పురపాలకంగా ఉండేలా తడి, పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ అంకుశ్‌పావలి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు అంకెపాక నవీన్, హెల్త్‌అసిస్టెంట్‌లు, జవాన్లు పాల్గొన్నారు.

## గుండాలలో పొలంబాటలో విద్యుత్తుశాఖ



గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో విద్యుత్తు శాఖ రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం విద్యుత్తుశాఖ అధికారులు జిల్లా యస్.ఈ బికసింగ్, డీఈ నందయ్య, ఏడీఈ కోటేశ్వర్‌రావు, ఏఈ రమేష్‌బాబు రైతులతో కలసి పొలంబాట పట్టారు. ఈ క్రమంలో పొలంలో రైతులు విద్యుత్తు మోటార్లు కెపాసిటర్లు వాడకం వల్ల కలిగే నష్టాలను, ఆటో స్టార్టర్ల వాడకం కవల్ల కలిగే నష్టాలను వివరించారు. విద్యుత్తు ప్రమాదాలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, విద్యుత్తు చౌర్యం వల్ల ఇబ్బందులు, గృహజ్యోతి పథకం గురించి వివరించారు. అంతే కాకుండా రైతులకు విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా విద్యుత్తు సిబ్బంది చూడాలని అన్నారు. వినియోగ దారులకు మెరుగైన విద్యుత్తు సరఫరాను అందించాలని తెలిపారు.

## నాగారంలో వైద్యశిబిరం



గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండలం నాగారం గ్రామంలో సీజనల్ వ్యాధుల నేపథ్యంలో గుండాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మనీష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరంను ఉద్దేశించి వైద్యాధికారి మనీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచిచల్లార్చిన నీటిని తాగాలను సూచించారు. ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దని హెచ్చరించారు. ల్యాబ్‌లు ధరల పట్టికను పెట్టాలని అధిక ధరలు తీసుకుంటే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ సత్యం, ఎల్టి రమేష్; ఏఎన్ఎం భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రాఘువులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని సింగరేణి కోల్ ట్రాన్స్‌పోర్ట్ లారీ లోడింగ్, అన్‌లోడింగ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేక్.యాకూబ్ షావలి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో అసెంబ్లీ సమావేశాలలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలకు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, భాజాపా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా సమస్యలను పరిష్కరించాలని ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సింగరేణిలో పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు వైద్యం, మౌళిక సదుపాయాలు, కనీస వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులుగా కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామగుండం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మధు, తిరుపతి, మణుగూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బొద్దున రాజేశ్; సమ్మయ్య, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అకాడమీలో కరెంట్ షాక్‌తో మహిళ మృతి
## ప్రాణం ఖరీదు ఐదు లక్షలు..?

క్రైం ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఉన్న ఓ ఆకాడమీ సెంటర్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న ఓ మహిళ కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆమె ప్రాణానికి అకాడమీ యాజమాన్యం వెలకట్టి ఐదు లక్షల పరిహారంగా బేరసారాలు కుదిరించినట్లు ప్రచారం సాగుతోంది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటన ఎవరికి తెలియకుండా గోప్యంగా అకాడమీ నిర్వహకులు నిర్వహించినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంకు చెందిన 26 సంవత్సరాల వయస్సు కలిగిన ఓ మహిళ తన భర్తతో కలిసి గత 5 సంవత్సరాలుగా ఈ అకాడమీలో వంట పనిచేస్తూ ఉన్నారు. ఈ క్రమంలో రూమ్స్‌కి సంబంధించిన తాళపు చెవులను గ్రౌండ్ ఫ్లోర్‌లో నుంచి పై ఫ్లోర్‌లో ఉన్న మరో మహిళకు తాళపు చెవుల గుత్తిని పైకి విసరగా పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో ఆ మహిళ చిన్నరాడు సాయంతో తీసే ప్రయత్నం చేయగా కరెంట్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా ఇక్కడికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులు ఏక్షణంలో అయినా పిల్లలు ఈ వైర్లు పట్టుకునే అవకాశం ఉందని, పిల్లలకు వైర్లతో ప్రమాదం ఉందని అకాడమీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తుంది. ఎటువంటి చర్యలు తీసుకోలేపోవడంతో ఓ నిండు ప్రాణం గాల్లో కలిసిపోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు హాస్టల్లో కరెంట్‌షాక్ తగలడంతో బాధ్యత మహిళలను వైరా రోడ్‌లోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించగా యాజమాన్యం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు సమాచారం. ఈ వ్యవహారాన్ని బయటకు తెలియకుండా ఐదు లక్షలకు బేరం కుదిర్చినట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అకాడమీలపై అధికారులు చర్యలు తీసుకుని ఉంటే నేడు ఓ నిండు ప్రాణం గాల్లో కలిసిపోకుండా ఉండేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన ఘటనపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

## రేవంత్‌రెడ్డి... నోరు అదుపులో పెట్టుకోండి...

- మహిళలకు అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా.!
- ఆడబిడ్డలకు సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, తెలంగాణ ఆడబిడ్డల పట్ల ఏ మాత్రం గౌరవం లేదని, అదికారం, అహంకారంతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని, ఆ వ్యాఖ్యలను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బీఆర్ఎస్ పాఈర్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఎల్ఐసీ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధ్రరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు పెద్దపీట వేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను అసెంబ్లీలో ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని, కనీసం ఈ సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతదని, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ సీఎం అసెంబ్లీ సాక్షితగా తన స్థాయి మర్చిపోయి నీఛమైన వ్యాఖ్యలను చేయడం సరైంది కాదని, దీన్ని అందరూ ఖండించాలన్నారు. తమ ఇద్దరు మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలని, ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చిన వాల్లని, రేవంత్‌లాగా పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వారు కాదని విమర్శించారు. ఇపనపటికైనా సీఎం బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, కొల్లు పద్మ, వేముల ప్రసాద్, అంబుల వేణు, దూడల బుచ్చయ్య, కొట్టి వెంకటేశ్వర్లు, అన్వర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ ముష్కాన్-10వ విడతలో 22 మంది బాలకార్మికులకు విముక్తి

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 2 - ప్రభాతవార్త:



బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముష్కాన్ 10వ విడతలో జిల్లా వ్యాప్తంగా 22 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ ముష్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముష్కాన్ 10 కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 22 మంది బాలకార్మికులను గుర్తించడమైందని తెలిపారు. ఇందులో 20 మంది మగపిల్లలు, ఇదనదరు బాలికలు ఉన్నారు. వీరిలో 20 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, ఇద్దరిని బాలుర సంరక్షణా కేంద్రానికి తరలించడమైందని, జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

## భారీగా గంజాయిని పట్టుకున్న పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 2 - ప్రభాతవార్త:

జిల్లాలోని బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారుగా రూ.62 లక్షల విలువైన విలువైన 247 కేజీల నిషేదిత గంజాయిని వాహన తనిఖీల్లో చాకచక్యంగా పట్టుకున్నారు. దాడులు నిర్వహించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు ప్రవీణ్, సుమన్, బూర్గంపాడు ఎస్సై రాజేష్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిషేదిత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 8712682133, 8712682135 నంబరలనకు సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా చేయడంలో జిల్లా ప్రజలు కూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు.

## 247 కేజీల నిషేదిత గంజాయి పట్టివేత

- వివరాలు వెల్లడించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సత్యనారాయణ



పాల్వంచ, ఆగస్టు 2 - ప్రభాతవార్త:

జిల్లాలోని బూర్గంపాడు ఎస్సై రాజేష్ తన పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సత్యనారాయణ, ఎసైనసలు ప్రవీణ్, సుమన్, టాస్క్‌ఫోర్‌నసే సిబ్బందితో కలిసి విశ్వసనీయ సమాచారం మేరకు సారపాక గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిషేదిత గంజాయి పట్టుకున్నారు. ఇన్నోవా రిజిస్ట్రేషన్ నంబర్ ఏపీ 26 బీఆర్ 7003, జెస్ట్ కారు రిజిస్ట్రేషన్ నంబర్ టీఎస్ 04 ఈసీ 9740, డిజైర్ కార్ రిజిస్ట్రేషన్ నంబర్ టీఎస్ 28 జే8305 అను నంబర్లు గల కారులో భద్రాచలం వైపు నుంచి మణుగూరు క్రాస్‌రోడ్ వైపునకు వస్తుండగా పోలీసులు కార్లను ఆపి ఒక్కసారిగా ఆపి వెనుకకు తిప్పుకునే ప్రయత్నం చేస్తూ అనుమానాస్పదంగా కనపడగా వాటిని పోలీసులు ఆపి పట్టుకొని తనిఖీ చేశారు. రెండు కార్ల డిక్కీల్లో చూడగా బ్రౌన్ కలర్ టేపుతో చుట్టి ఉన్న నిషేదిత గంజాయి ప్యాకెట్లను పట్టుకోవడం జరిగింది. తనోజ్, కిషన్‌కుమార్ దాస్, భూక్యా దేవేందర్, రావులపల్లి ప్రతాప్, ములగాడ అన్వేష్, బావికాడి శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 247.285 కేజీల గంజాయి, వీటి విలువ రూ.61,82,125 ఉంటుందని చెప్పారు. ప్రధాన నింధితుడు శివశంకర్‌రెడ్డి, మహేందర్ సింగ్, కిల్లో మోహన్, పొటేరు మోహన్‌రావు, రామారావు, లతీఫ్‌లు పరారీలో ఉన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నాటి పోరాటలే నేటి ఫలితాలు

దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,2,ప్రభాతవార్త ;

బదిలిలు,ప్రమోషన్ల కొరకు యుఎస్‌పిసి.జెఎసిటిఒ అధ్యర్యంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్నామని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రమేష్ కుమార్ అన్నారు.ఆయన మాట్లాడుతూ పలుసమస్యలను ముందే ఊహించి ఎంఎల్‌సి,ఉపాధ్యాయ సంఘంగా మంత్రులతో ఆధికారులతో కలిసి తగు చర్యలు తీసుకుంటు టెట్‌తో సబంధం లేకుండా కౌన్సిలింగ్‌లో పాల్గోనడానికి కృషి చేశామన్నారు.కౌన్సిలింగ్ జరిగే వెబ్ ఆప్షన్ అర్ధరాత్రి వరకు అన్ని సంఘాలకు సమస్యలను పరిష్కరించిన చావా రవి,నర్సిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఐటిడిఏలో బదిలిలు, ప్రమోషన్లు 317 సమస్యలకు ఆగస్టు 15 లోపు ముగింపు పలకాలని ప్రయత్నాలు సాగుతున్నయని తెలిపారు.పాఠశాలలో అవసరాలకు సర్వీస్ పర్సన్‌లను నియమించుటకు,మధ్యాహ్న బోజనం వర్కర్లకు జీతాలు,మెనూ రెట్లను పెరిగె విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నమని తెలిపారు.

## కనకదుర్గ ఆలయంలో అషాడ మాస ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుర్రాలచెర్వు వద్ద స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తులు ఆషాడ మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఆలయంలో పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించగా అమ్మవారు భక్తులకు గాజుల అలంకరణలో దర్శనమివ్వడం జరిగింది. ఆషాడ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు బోనాలతో అమ్మవారి వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ప్రధాని మోడీ, మంద కృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం



దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:

మందలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టు ఆమోదం తెలపడంపై మందకృష్ణ మాదిగ పోరాటం, ఎంతో మంది దళితుల ప్రాణత్యాగాల వల్ల సాధ్యమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొలికపోగు ముసలయ్య, రావూరి వీరయ్య, రాయల పుల్లారావు, రమణ, రామకృష్ణ, శివకృష్ణ, బిజెపి నాయకులు దుర్గమ్మ, దారా రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై దృష్టి సారించిన పంచాయతీ సిబ్బంది



### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**కారేపల్లి, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీలో పరిసరాల పారిశుధ్యం పై సిబ్బంది దృష్టి సారించారు అంతర్ రహదారుల వద్ద చెత్తాచెదారాన్ని తొలగించి డంపింగ్ యార్డ్ కు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారు ఇదే క్రమంలో రహదారులపై మురుగునీరు ఉండకుండా ప్రక్కకు వెళ్లే విధంగా కాల్వలు తీశారు అంబేద్కర్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా పైప్లైన్ లీకేజీ తో రహదారులు పై నీళ్లతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన కార్యదర్శి తిలక్ కిషోర్ సిబ్బందితో పైప్ లైన్ ఏర్పాటు చేసి లీకేజీలను గమనించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు అదేవిధంగా చాకలి బజార్లో మురికి నీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుంట ఏర్పాటు చేసి తెలిపారు రహదారి ప్రక్కన డ్రైన్లను శుభ్రం చేయడంతో పాటు చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు గ్రామపంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం తో పాటు డ్రైనేజీల పరిశుభ్రత చెత్తాచెదారం తొలగించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు ప్రధానంగా ఇళ్లలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్తులను కోరారు శానిటేషన్ ప్రక్రియపై ఇటీవల అవగాహన సమావేశం నిర్వహించామన్నారు గ్రామపంచాయతీలో నాలుగు టీములుగా ఏర్పడి మంగళ శుక్రవారం నాడు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిని చేపట్టినట్లు తెలిపారు గ్రామపంచాయతీ సిబ్బందికి స్థానిక ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు ఆయా వీధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియపరిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు జ్వరాల తీవ్రత అధికంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియలో అప్రమత్తత అవసరం



### మీసేవ బాధ్యులతో తహశీల్దార్ సమావేశం

**కారేపల్లి, ఆగస్టు 2,, (ప్రభాతవార్త) :** రెవెన్యూ భూములకు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియ నిర్వహించేటప్పుడు మీసేవ కేంద్రాల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తహశీల్దార్ సోనబోయిన సంపత్ కుమార్ మీసేవ కేంద్రాల బాధ్యులను ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో మీసేవ బాధ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి మీ సేవా ద్వారా దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అనవసరమైన నిబంధనలతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, రెవెన్యూ భూముల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాలతో మండల కార్యాలయంలో సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు దరఖాస్తులను ఆన్లైన్ చేసే ప్రక్రియలో ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకునేందుకు సహాయక కేంద్రాన్ని సంప్రదించాలని ఇష్టారీతిన ఆన్లైన్ నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన ఆధారాలు లేకపోయినా ఆన్లైన్ చేయడంతో ధరణిలో కుప్పలు తెప్పలుగా పెండింగ్ ఫైలు ఉంటున్నాయి అన్నారు. వీటన్నిటి పరిష్కారంతో పాటు రైతుల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు టీఎం 33, వారసత్వం, పిటిబి దరఖాస్తు చేసేటప్పుడు సరైన పత్రాలను పరిశీలించి నిబంధన ప్రకారం చేయాలన్నారు. ప్రధానంగా టీఎం 33 ఆన్లైన్ చేసే సమయంలో తప్పనిసరిగా పాత పాస్ పుస్తకం కలిగి ఉన్న వారికి మాత్రమే ఆన్లైన్ చేయాలన్నారు. సాదా బైనామా, స్టాంపు పేపర్ పైన విక్రయాలు ఉంటే ఆన్లైన్ చేయవద్దన్నారు. దీంతోపాటుగా రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసేందుకు కేవలం మీ సేవ ద్వారా మాత్రమే సైట్ ఓపెన్ అయిందని, దరఖాస్తుదారులు మీసేవలో దరఖాస్తు చేసిన తర్వాత సదరు ఫారాలను వారి వద్ద ఉంచుకోవాలని ప్రభుత్వం అవకాశం కల్పించిన వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. అప్పటివరకు దరఖాస్తుదారులు తమ వద్దనే సదరు దరఖాస్తు ఫారాలను ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిధావర్లు సామినేని నరసింహారావు, జార్జ్ పాల్గొన్నారు.

## హామీలకే పరిమితమైన 50పడకల ఆస్పత్రి ఏర్పాటు



**కారేపల్లి, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :** కారేపల్లిలో 50పడకల ఆస్పత్రి ఏర్పాటు హామీలకే పరిమితమైందని ఆచరణకు నోచుకోలేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం శ్రక్రవారం విమర్శించారు. గిరిజన సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. వీరభద్రం మాట్లాడుతూ.... ప్రజా ప్రభుత్వం కారేపల్లి ఏజన్సీ మండల సమగ్రత పరిష్కారానికి తగిన స్థాయిలో నిధులు కేటాయించి పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపి మండల నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం పాఠశాలలో తగిన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల సంఖ్య 300లు చేరిందని, పంట వంట పరిశుభ్రత, సిబ్బంది లేక ఇబ్బంది అవుతుందని, విద్యార్థులకు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. 300ల మంది విద్యార్థులకు తగిన స్థాయిలో మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మంజూరైన మరుగుదొడ్లను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అత్యధికంగా గిరిజన బాలికలు ఉన్న కస్తూరి భా పాఠశాల సమస్యలు పరిష్కరించకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. గుర్తించిన సమస్యలపై క్రైస్తవ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భూక్యా వీరభద్రం విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర చిన్న గన్యా, చందర్, నాగ, భద్రి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

**వైరా, ఆగస్ట్02,(ప్రభాతవార్త):**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా తడి పొడి చెత్తను మున్సిపాల్ వారి ట్రాక్టర్కు అందించాలని తద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయని తెలిపారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్ళల్లో పరిసర ప్రాంతాల్లో నీటిని తొలగించాలని అన్నారు. వార్డు పరిధిలో శానిటేషన్ ఇబ్బందులు ఉన్నాచో మున్సిపాలిటీ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించి వారంలో రెండు రోజులు మన ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకొని డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నర్సింహారావు, ఆర్పి నాగమణి, ఆశా వర్కర్ రేణుక, శ్రీలత పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగ్స్ అందజేత

**వైరా, ఆగస్ట్02,(ప్రభాతవార్త):**



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల నందు ఒకటి నుంచి 5వ తరగతి చదవుతున్న స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ బుక్స్ మెటీరియల్ అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిల్లలకు అందించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో స్కూల్ నందు కావాల్సిన మెటీరియల్ అందించామని తెలిపారు. జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్రావు మాట్లాడుతూ వైరాలోని అన్ని ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మౌళిక సదుపాయాలు మైక్ సెట్లను కూడా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, సభ్యులు కొల్లా రాంబాబు, చింతోజు నాగేశ్వరరావు, తాటికొండ రాము, కట్ల సురేష్, వై.బుచ్చిరామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రభాకర్రావు, కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శిశువు పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టాలి

**కారేపల్లి, ఆగస్టు 2,, (ప్రభాతవార్త) :** శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ టి గీతాబాయి అన్నారు. గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని కొమ్ముగూడెం 1 అంగన్వాడి కేంద్రం లో శుక్రవారం తల్లుల తో సమావేశం ఏర్పాటు చేసి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సూపర్వైజర్ టి. గీతాబాయి మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, తల్లి ముర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, అందువల్ల పిల్లలకు న్యూమోనియా, నీళ్ల విరోచనాలు, ఇన్ఫెక్షన్ వంటివి సోకకుండా, ఆరోగ్యంగా ఉంటారని, అందుకే పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడి టీచర్ పి. ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్త పి. సుజాత, ఆయా ఎస్. కౌసల్య పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రూ. 2 లక్షలు రుణమాఫీ అమలు చేయాలి...

**కారేపల్లి, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రైతుకలు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ ఖమ్మం కార్యదర్శి వై ప్రకాష్ శ్రక్రవారం పేర్కొన్నారు. రకరకాల మాయమాటలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యల పట్టించుకోవటం లేదన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ విషయంలో బ్యాంకర్లు రైతులను రకరకాల నిబంధనలు పెడుతూ రోజుల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. రైతులకు పాస్ బుక్, రేషన్ కార్డులు ఉంటేనే మాఫీ వర్తిస్తుందని, లేనివారికి ఇవ్వటం లేదనడం ఎంతవరకు సబబు అన్నారు. పట్టాదార్ పాసు బుక్కులు కూడా పూర్తిగా రైతులకు ఇవ్వకపోవడంతో రైతాంగం రుణమాఫీ రాక నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. సన్న, చిన్న కారు, మధ్య తరగతి రైతాంగానికి మాత్రం రూ. 2 లక్షలు రుణమాఫీ చేయటంలో ప్రభుత్వాలు నానా రకాల నిబంధనలు పెట్టుతూ రైతాంగాన్ని నష్టపరుస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు ఏలాంటి షరతులు పెట్టకుండా వివిధ బ్యాంకుల్లో అప్పులు పొందియున్న రైతులందరిని గుర్తించి రూ. 2లక్షలు రుణమాఫీ వెంటనే చేయాలని పాత రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతుల సమస్య పరిష్కారమే ప్రభుత్వ ఏజెండా

**కారేపల్లి, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :** తెలంగాణ రైతుల సమస్య పరిష్కారమే ప్రభుత్వ ఏజెండా లని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు, పాత కమలాపురం మాజీ సర్పంచ్ గుగులోత్ పద్మ మంగ్యా నాయక్ పేర్కొన్నారు. కారేపల్లి మండలం పాత కమలాపురంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ..... రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేసి, రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు సీఎం రేవంత్రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6గ్యారంటీల అమలుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతోందన్నారు. ఆగస్టు 15నాటికి అర్హులైన రైతులందరికి రుణమాఫీ జరుగుతుందని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జివి మాల్ వారి సహకారంతో బ్లేజర్స్ పంపిణీ

**వైరా, ఆగస్ట్02,(ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు జివి మాల్



వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీత సహకారంతో సిపిఎస్(గుట్టబడి) పాఠశాలలో నాల్గో, ఐదో తరగతి విద్యనభ్యసించే 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా తయారు చేసిన రూ.10వేలు విలువ చేసే బ్లేజర్స్ అందజేశారు. స్కూల్కు బ్లేజర్స్ అందించినందుకు పెనుగొండ ఉపేంద్రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు జి.గృహలక్ష్మి, పుష్ప, సునీత, యాస కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల అస్పత్రిని వేగంగా పూర్తి చేయండి

**ఆస్పత్రి చుట్టూ ఉన్న చెత్తా చెదారాన్ని శుభ్రం చేయండి**

**కాంట్రాక్టర్‌ను ఆదేశించిన డా. మట్టా**





*సత్తుపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:* సత్తుపల్లి పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రిని వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ సంబంధిత అధికారులను కోరారు. ఆస్పత్రి పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి కావొస్తున్నా నిర్మాణ పనులు నత్త నడక నడుస్తుండడాన్ని శుక్రవారం పరిశీలించిన డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ. 34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణాలు ప్రారంభించిన ఈ హాస్పిటల్‌ను ఎన్ని రోజుల్లో పూర్తి చేసి అప్పగిస్తారని నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవం నాటికి అందించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను డా. మట్టా దయానంద్ ఫోన్ ద్వారా ఆదేశించడం జరిగింది. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న ఈ హాస్పిటల్ చుట్టూ చెత్తా చెదారంతో డంపింగ్ యార్డును తలపిస్తుందని, అసలే వర్షాకాలం సీజన్ దృష్ట్యా ఆస్పత్రి చుట్టూ అశుభ్రత కారణంగా ప్రజలకు వ్యాధులకు సంక్రమించే అవకాశం ఉన్న దృష్ట్యా ఈ చెత్తా చెదారాన్ని 24 గంటల్లో శుభ్రం చేయించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను డా.మట్టా ఫోన్ ద్వారా ఆదేశించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించి ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి వచ్చే పేషెంట్ల పట్ల వైద్య సిబ్బంది స్నేహభావంతో వైద్యం చేసి వారికి కావాల్సిన మందులను సప్లయ్ చేయాలని సూచించారు. వర్షాకాలం సీజన్ దృష్ట్యా జ్వరపీడితులు ఎక్కువగా ఉన్నారని, డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు వైదన సేవలు అందించాలని సూచించారు. అదే విధంగా ఆస్పత్రిలో వైద్యులు రోగులను పరిక్షించే సమయాల్లో డాక్టర్‌కు, పేషెంట్లకు మధ్య తాడు కట్టి రోగులను వెడంగా ఉంచి పరీక్షలు చేస్తున్నారని డా. దయానంద్ దృష్టికి పేషెంట్లు తీసుకెళ్లడంతో ఓపీ గదులను పరిశీలించిన డా. దయానంద్ మధ్యలో కట్టిన తాళ్లు తీసివేసి చూడాలని రోగులకు ఎక్కువ మంది గదిలోకి వచ్చే విధంగా కాకుండా గేట్టు వద్ద ఒకక్కరిని పెట్టి, లోపలికి ఒకరిని పిలిచి వైద్య పరీక్షలు చేయాలని ఆయన సూచించారు. అనంతరం వైద్యులచే డా. దయానంద్ పరీక్షలు చేయించుకున్నారు. ఆయన వెంట సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నర్సింహారావు, పింగళి శామ్యుల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, దొడ్డా శ్రీనివాసరావు, ఉడతనేని అప్పారావు, ఎండి కమల్ పాషా, ఇమ్మడి ప్రసాద్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మృత దేహాలను సందర్శించిన డా. మట్టా : మండల పరిధిలోని గంగారం పెట్రోల్ బంక్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రామగోవిందాపురం గ్రామానికి చెందిన ముదన వెంకటేశ్వరరావు, బేతి సురేష్, ఎస్‌కె. కరిముల్లా అనే విద్యార్థి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మార్చురీలో ఉంచగా డా. మట్టా సందర్శించి పరిశీలించారు . ప్రమాదం జరిగిన తీరును వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పిఆర్ డీఈని సన్మానించిన డా. మట్టా



*సత్తుపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:* సత్తుపల్లి పంచాయతీరాజ్ డివిజన్ ఇంజనీర్‌గా ఎ.వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ మరియు ఎంపిడివో సిహెచ్. నాగేశ్వరరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డిలు డీఈ కార్యాలయంలో కలిసి వెంకటేశ్వరరావును శాలువాలతో సన్మానించారు. 2018వ సంవత్సరం నుండి మండల పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్నటువంటి వెంకటేశ్వరరావుకు ప్రభుత్వం డీఈగా పదోన్నతి కల్పించి ఇక్కడే పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. 6 సంవత్సరాలు సుదీర్ఘకాలంపాటు మండల ఏఈగా పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వహించిన ఆయన విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా నిర్వహించి ఉన్నతాధికారుల దృష్టిలో మంచి అధికారిగా గుర్తింపు పొందడం వల్ల ఆయనకు ప్రభుత్వం పదోన్నతి కల్పించి ఇక్కడే పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. డీఈగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావుకు పట్టణంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. డీఈని కలిసిన వారిలో ఏఈ సాయి కృష్ణ, మండలంలోని పలు పంచాయతీ రాజ్ సెక్రటరీలు మరియు కార్యాలయ సిబ్బంది ఆయనను మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోషల్ ఆడిట్ సభ




*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త* ఉపాధి హామి పథకం మండల సోషల్ ఆడిట్ సభ సమావేశం శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ ఏడాది రూ. 5 కోట్ల పనులు చేపట్టగా వారం రోజుల నుండి ముందుగా సోషల్ ఆడిట్ సిబ్బంది గ్రామంలో చేసిన పనులతో పాటు సామాజిక పింఛన్లపై ఇంటింటికి వెళ్లి ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే కొంత మంది ఉపాధి హామి సిబ్బందిని బ్లాక్ మెయిల్ చేశారనే విమర్శలు వచ్చాయి. గతంలో ఏన్నడూ లేని విధంగా ఈ సారి వచ్చిన సోషల్ ఆడిట్ సిబ్బంది హుందాతనం కోల్పోయే విధంగా కూలీలకు చెల్లించిన డబ్బులపైనే రికవరీ చేయాలని సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదు చేశారు.ఏది ఏమైనా గతంలో జరిగిన సోషల్ ఆడిట్‌కు శనివారం జరిగిన 15వ విడత సోషల్ ఆడిట్ సభకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శలు వచ్చాయి. దాదాపు సోషల్ ఆడిట్ సిబ్బందికి రెండు లక్షల రూపాయలకు పైగా నిధులు ఖర్చయినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఏపిడి వెంకటపతిరాజు, ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ఎంపిఒ కొండపల్లి శ్రీదేవి, ఏపిఒ కోటయ్య, ఈసీ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సెక్రటరీని కలిసిన ఏఎంసీ చైర్మన్ ఆనంద్



*సత్తుపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:* సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం నూతనంగా నియమించిన దోమ ఆనంద్‌బాబును హైదరాబాదులోని మహిళ, శిశు, వికలాంగులు, వయోవృద్ధులశాఖ ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ (ఐఎఎస్)ను శుక్రవారం మర్యాధ పూర్వకంగా కలిశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ల సూచనల మేరకు ప్రభుత్వం దోమ ఆనంద్‌బాబును ఏఎంసీ చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ కార్యదర్శి కరుణను కలిసి పలు విషాలను ఆమెతో చర్చించడం జరిగింది. ఈయనతో పాటు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి ఉన్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం అమలుపై సమీక్షా సమావేశం




*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త* స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ యం.చంద్రమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛదనం, పచ్చదనం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభించిందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రోజువారి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల పంచాయితీ అధికారి, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదిదరులు పాల్గొన్నారు.

## సోమవారం గ్రీవెన్స్‌డే



*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త* ఈ నెల 5వ తేదీన తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు తహశీల్దార్ వి. రవికుమార్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజలు హాజరై మండల స్థాయిలో గ్రీవెన్స్ డేలో దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## తీజ్ పండుగ వేడుకకు సిద్ధం కావాలి...

*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:* తీజ్ పండుగ వేడుకకు గిరిజనులు సిద్ధం కావాలని సేవాలాల్ సేన జిల్లా యువజన అధ్యక్షుడు బానోత్ బాలకృష్ణ నాయక్ శుక్రవారం పిలుపునిచ్చారు. దాన్యాతండాలో ప్రసంగిస్తూ గిరిజన తండాలలో వారి కట్టు బొట్టు సాంప్రదాయాలు ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. ఈ పండుగ ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జరిగే సంబురాలు అంబరాన్ని అంటుతున్నాయిని అన్నారు.

## దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపిన కస్తాల



*కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త* సత్తుపల్లి ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టా రాగమయి గెలుపు కోసం తన వంతు కృషిచేసిన కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కస్తాల నరేంద్రచౌదరి శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తనకు కేన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కృతజ్ఞతా సభకు బయలుదేరి వెళ్ళిన ఉపాధ్యాయులు

*కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త* మండల పరిధిలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయులు 84 మంది శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతా సభకు కల్లూరు నుంచి తరలివెళ్ళారు. తమకు బదిలీలు, పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞత సభకు హైదరాబాద్ వెళ్ళి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణిను సద్వినియోగం చేసుకోండి



*కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త* కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోగల మండల తహశీల్దార్ కార్యాలయాలలో ప్రతి సోమవారం ఉదయం గం. 10.00ల నుంచి మధ్యాహ్నం గం. 1.00 వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ రాజేంద్ర కోరారు. కల్లూరు డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన ప్రజలు ఆయా తహశీల్దార్ కార్యాలయాలలో తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు.

## ప్రజలు తరపున బిజేపి నిత్యం పోరాటం చేస్తుంది



*కార్పొరేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:*
నగరంలో రెండవ పట్టణ బిజేపి మండల కార్యవర్గ సమావేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలు తరపున పోరాటం చేయాలని, వారిచ్చిన 6 గ్యారెంటీలు అమలయ్యే విధంగా ప్రజల తరపున బిజేపి ప్రతి నిత్యం పోరాటం చేస్తుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టులో తీర్పు అనుకూలంగా రావడం,యావత్ మాదిగ జాతి నిజంగా వారి 30 సంవత్సరాల ఉద్యమాన్ని నడిపించిన మంద కృష్ణ మాదిగకు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి, జాతీయ పార్టీ పెద్దలకు, రాష్ట్ర పార్టీకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల నాగరాజు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రెండో పట్టణ అధ్యక్షులు తాజ్ నూతభద్రం, దొడ్డపల్లి అప్పారావు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, రుద్రగాని మాదవ్, దాసరి మధు, సురేష్, తుడుపునూరి రవీందర్ తదితరులు ఉన్నారు.

## ఖానాపురం హావేలి ఎస్సై బదిలీ

*క్రైం ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త:*



ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఖానాపురం హావేలి సర్కిల్ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహించిన పెంటారి సంతోష్ జిల్లా పోలీస్ కమీషనర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం కమీషనర్ ఆదేశాలు పురస్కరించుకొని నేలకొండపల్లిలో బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్‌కు చెందిన సంతోష్ ఇప్పటి వరకు రఘునాథపాలెం ఆళ్లపల్లి బూర్గంపాడ్, అశ్వాపురం, చర్ల, ఖానాపురం హావేలిలో పనిచేసి విధులు నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదిన హావేలిలో బాధ్యతలు స్వీకరిస్తూ ఇప్పటి వరకు సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సంతోష్‌ను కొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

## సిఎస్ఆర్ఎంఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కళావతిబాయి



*ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త:*
ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓగా డాక్టర్ కళావతిబాయి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కళావతిబాయి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలో ఆమె డిఎంఅండ్‌హెచ్‌వోగా విధులు నిర్వర్తించారు. ఖమ్మంకు మెడికల్ కళాశాల మంజూరు కావడం, ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి పూర్తిస్థాయి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ పోస్ట్ అవసరం కావడంతో కళావతిబాయిని ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె పూర్తిస్థాయి బాధ్యతలు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో స్వీకరించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, ల్యాబ్ ఇంచార్జి నందగిరి శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

## ఎస్సైగా పి.సంతోష్ బాధ్యతలు స్వీకారం

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ఎస్సైగా పెంటరి సంతోష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడి పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తోట నాగరాజును ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌కు బదిలీ చేసారు. దీంతో ఖమ్మం ఖానాపురం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్సై పెంటరి సంతోష్ బదిలీ పై ఇక్కడికి వచ్చారు.

## ఆరోగ్యమే అభివృద్ధికి మూలాధారం



*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
పారిశుద్యమే ప్రగతికి నాంది అని కామేపల్లి మండలం పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య శుక్రవారం అన్నారు.ఆరోగ్యమే అభివృద్ధికి మూలాధారం అని పేర్కొన్నారు.తాళ్ళగూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నారు.పంచాయితీ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ప్రత్యేక చొరవ తీసుకొని నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు.మౌళిక సదుపాయాల కల్పనకుతమ వంతుగా కృషి చేస్తున్నారు.ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తున్నారు.గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి ప్రజలను మన్ననలు పొందుతున్నారు.లక్ష్మయ్య కృషి,పట్టుదలను ప్రజలు,ప్రజా ప్రతినిధులు,అధికారులు,ఉద్యోగులు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నల్లమోతు వెంకటనర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జగన్నాథ్‌రెడ్డి



*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ పుల్లూరు బుగ్గవాగు ఆయకట్టు ఛైర్మన్ గింజల వెంకటనారాయణరెడ్డి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకటనారాయణరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు, మాలోతు భావుసింగ్ ,వారి కుమారులు గింజల నర్సిరెడ్డి, గింజల శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5న ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవం

*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



కామేపల్లి రైతు వేదికలో ఈ నెల 5న ఉదయం 10:30గంటలకు ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, కో ఆప్షన్ మెంబర్‌ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో వారికి ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్ శుక్రవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ముందస్తుగా ఇద్దరు సర్పంచ్‌ల అరెస్టు


*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడి కోసం సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం బయలు దేరనున్న నేలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, అమ్మగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండు సతీష్, గువ్వలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లును స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పాత బిల్లుల బకాయిల విషయమైరాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అసెంబ్లీ ముట్టడి కోసం ఆందోళన చేపట్టింది.

## స్వచ్ఛదనం, పచ్చదనం సమావేశాన్ని జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంను విజయవంతం చేసేందుకు ఈ నెల 3వ తేదీ ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో యం.యర్రయ్య విలేకరులకు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పని సరిగా ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
అనారోగ్యంకు గురైన చెన్నారం గ్రామంకు చెందిన నెల్లూరి నాగేశ్వరరావుకు అత్యవసర ఆపరేషన్ కొరకు అయ్యే ఖర్చుల నిమిత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కును శుక్రవారం నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి అందచేసారు. ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు మంకెనపల్లి నర్సింహరావు, ఐటికల నరసయ్య, సామాల మల్లిఖార్జునరావు, మారేపల్లి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాసులను సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు నేలకొండపల్లి లోని స్త్రీశక్తి భవన్ నందు టిజిఎస్ ఆర్‌టిసి ఖమ్మం డిపో వారు దివ్యాంగులకు 50 శాతం రాయితీ పై ఇవ్వనున్న బస్ పాసులను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల సెర్ప్ ఏపిఎం బి.అశోకరాణి వెల్లడించారు. రాయితీ బస్ పాసులను పొందగోరు దివ్యాంగులు సదరన్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, ఒక ఫోటోతో పాటు రూ.50లు తీసుకుని స్త్రీశక్తి భవన్ నందు ఆర్‌టిసి వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంప్‌కు వచ్చి బస్ పాసులను తీసుకోవాలని ఆమె చెప్పారు.

# ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయ్

**-ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలి**

**-మరలా ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదు**

**-విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-విధుల పట్ల ఏ మాత్రం అలసత్వం వహించినా సహించేది లేదు**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన పట్ల సంబంధిత ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు వారి పరిధిలోని పాఠశాలలను ప్రధానోపాధ్యాయులతో సమన్వయంగా ఉండి పాఠశాలలు సక్రమంగా నడిచే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్లో ఏటీడీవోలు, పాఠశాలల ప్రత్యేకాధికారులతో పాఠశాలల పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల పనితీరు బాగాలేదని, పిల్లలకు సరైన పద్ధతిలో విద్యాబోధన జరగడం లేదని, కొన్ని పాఠశాలల్లో పిల్లల చేత పనులు చేయిస్తున్నారని, ప్రధానోపాధ్యాయుల అనుమతి లేకుండా పాఠశాలల విద్యార్థినిలు పాఠశాలల నుంచి వెళ్ళిపోవడం, పరిశుభ్రత పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం వంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయని, ఏ సమాచారం వచ్చినా ముందుగా డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు అవుతున్నాయనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు విద్యాబోధనపై అశ్రద్ధ చూపుతున్నారని, వారు వెళ్ళే వరకు తప్పనిసరిగా విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో పిల్లలకు గైడ్ల ద్వారా టెస్టులు నిర్వహిస్తున్నారని, స్వయంగా ఆకస్మిక తనిఖీ సమయంలో నా దృష్టికి వచ్చిందని, ఇకముందు గైడ్ల ద్వారా టెస్టుల నిర్వహించే పద్ధతి మానుకోవాలని అన్నారు. కొన్ని పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సరిపడా భోజనం అందడం లేదని, రాత్రిపూట మిగిలినవి కూడా పిల్లలకు సరఫరా చేస్తున్నారని, మెనూ ప్రకారం సంబంధిత డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణిలు, ఏటీడీవోలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్నారు. ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా వారానికి రెండు సార్లు అయినా సంబంధిత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలని, ఉదయం కానీ, సాయంత్రం కానీ ఆకస్మిక తనిఖీ చేసి, పిల్లల యొక్క మానసిక స్థితిగతులను తెలుసుకుని విద్యాబోధన ఎలా జరుగుతున్నది పిల్లల చేత అడిగి తెలుసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. కొన్ని పాఠశాలలో పిల్లలు కూర్చొని భోజనం చేయడానికి డైనింగ్ హాల్స్ లేవని, డార్మెటరీ, డైనింగ్ హాల్, మంచినీరు, బాలికల పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్కు ఆదేశించారు. మరలా సమావేశానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఏటీడీవోలుస్పెషల్ ఆఫీసర్లు, పాఠశాలలో పర్యవేక్షణ నివేదికలు తీసుకురావాని, ఏ పాఠశాల నుంచి అయినా ఎవరి ద్వారానైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎంలు, సబ్జెక్టు టీచర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, విజయలక్ష్మి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, ఏసీఎంఓ రమణయ్య, డీటీఆర్వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏటీడీవోలు జహీరుద్దీన్, సత్యవతి, అశోక్, చంద్రమోహన్, రాధమ్మ, జీసీడీవో మంగతాయారు, జేడీఎం హరికృష్ణ, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## మాకు డబుల్బెడ్రూంలు ఇవ్వండి ..!

**జాతీయ రహదారిపై గోదావరి వరద బాధితుల ధర్నా**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ఇటీవల సంభవించిన గోదావరి వరదల కారణంగా ప్రభావితమైన అశోక్ నగర్కొత్తకాలనీ వాసు లు నన్నపనేని జడ్పీహై స్కూల్ పాఠశాలలో అధికారులు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయగా అందులో తలదాచుకున్న విషయం విధితమే. కాగా శుక్రవారం సాయంత్రం పాఠశాల ఎదురుగా గల జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వీరికి పలువురు కులసంఘ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ .. ప్రతి ఏటా గోదావరి వరదల కారణంగా మూట ముళ్ళే సర్దుకుని పునరావాస కేంద్రాలలో తలదాచుకోవాల్సి వస్తుందని, వరదలు తగ్గుముఖం పట్టిన అనంతరం దుర్వాసనతో కొట్టుమిట్టాడుతున్నామని వాపోయారు. ప్రతి యేడు ఈ గోసను పడలేకపోతున్నామని, శాశ్వత పరిష్కార మార్గం చూపించి మైదాన ప్రాంతాలలో మాకు డబుల్బెడ్రూంలు కేటాయించి ఇవ్వాలని ఎన్ని సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ యంత్రాంగం మాపై దృష్టి సారించి డబుల్బెడ్రూంలు కేటాయించాలని కోరారు. ధర్నా కారణంగా రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోవడంతో పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్లు సంఘటన స్థలానికి చేరుకుని కాలనీవాసులకు సర్దిచెప్పి ధర్నాను విరమింపజేశారు. దీంతో వాహనాల రాకపోకలు కొనసాగాయి.

# 247 కేజీల గంజాయి పట్టివేత





**-రూ.62లక్షలు ఉంటుందని అంచనా**

**-అదుపులో ఆరుగురు వ్యక్తులు, మరో ఆరుగురి కోసం గాలింపు చర్యలు**

**-వివరాలు వెల్లడించిన పాల్వంచ డీఎస్పీ సతీష్కుమార్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పల్లె ప్రకృతి వనం వద్ద వాహనాల తనిఖీలో 247 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను పాల్వంచ డీఎస్పీ సతీష్కుమార్ శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. సారపాక పల్లెప్రకృతి వనం వద్ద శుక్రవారం ఉదయం 7 గంటలకు బూర్గంపహాడ్ ఎస్సై ఈ.రాజేష్, సిబ్బంది, జిల్లా టాస్క్ఫోర్స్ సీఐ సత్యనారాయణ, ఎస్సై కే.సుమన్, జే.ప్రవీన్, టాస్క్ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టగా ఏపీ26బీఆర్7003 అనే నెంబర్ గల ఇన్నోవా, జెస్టీఎస్04,ఈసీ9 7403, డిజైర్ టీఎస్ 28జే8305 అనే నెంబర్ గల కార్లు భద్రాచలం వైపు నుంచి వస్తూ మణుగూరు క్రాస్ రోడ్డు వైపునకు వస్తూ ఉండగా పోలీసులను చూసి అనుమానస్పదంగా వస్తూ పోలీసులను చూసి వెనుకకు తిప్పే ప్రయత్నం చేశారని, వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆపి పట్టుకుని తనిఖీ చేయగా రెండ కార్లలోని వెనుక డిక్కీలో బ్రౌన్ కలర్తో చుట్టి ఉన్న నిషేధిత గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గమనించి వెంటనే ఆ కార్లలో ఉన్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని విచారణించినట్లు తెలియజేశారు. నిందితులు అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం గ్రామంకు చెందిన కదతనోత్ హరిష్, హైద్రాబాద్లోని గంగబోడికు చెందిన కిషన్కుమార్, మంగలహట్టా, జనగాంకు చెందిన కొడకండ్ల మండలం రేగుల గ్రామంకు చెందిన భూక్య దేవేందర్, బూర్గంపహాడ్ మండలం సారపాకలోని గాంధీనగర్కు చెందిన రావులపల్లి ప్రతాప్, తాళ్లగొమ్మూరుకు ఎంచిన ములగాడ అనేష్, హైద్రాబాద్లోని బంజారాహిల్స్ కు చెందిన బాచికాడి శ్రీనివాస్లుగా గుర్తించడం జరిగిందని అన్నారు. పట్టుబడిన కార్లలో మారుతీ డిజైర్ కారు ముందు పైలట్ వెహికల్గా ఉందని, మరో రెండు కార్లలో గంజాయి తరలిస్తూ పట్టుబడడం జరిగిందన్నారు. వీరితో కలిసి వ్యాపారం చేసే ప్రధాన నిందితుడు సారపాకకు చెందిన వ్యక్తి అయిన శివశంకర్రెడ్డి ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రధాన నిందితుడు శివశంకర్రెడ్డి సీలేరు ప్రాంతం నందు గంజాయిని కిలో మోహన్, పోటేరు మోహన్రావు, రామారావుల ద్వారా సేకరించి హైద్రాబాద్ నందు గల మహేందర్సింగ్ అనే వ్యక్తికి గంజాయిని ఇవ్వడం కోసం వెళ్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. గత కొంతకాలంగా చింతూరు, డొంకరాయి, సీలేరు ప్రాంతం నుంచి గంజాయిని సేకరించి హైద్రాబాద్, వివిధ రాష్ట్రాలలో అమ్ముతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని అన్నారు. వీరికి గంజాయి రవాణాలో కారును ఏర్పాటు చేసిన జనగామకు చెందిన లతీఫ్ ఈ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన ఆరుగురు వ్యక్తులు, పరారీలో ఆరుగురు వ్యక్తులు ఉన్నట్లు వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించడం జరుగుతుందని అన్నారు. పరారీలో ఉన్న నిందితుల కొరకు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.62లక్షలు ఉంటుందని, వారి వద్ద నుంచి 7 సెల్ఫోన్లు, రూ.8,300లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై ఈ.రాజేష్, టాస్క్ఫోర్స్ ఎస్సైలు సుమన్, జే.ప్రవీన్, బూర్గంపహాడ్ అదనపు ఎస్సై నాగభిక్షం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గంజాయిని పట్టుకొనుటకు చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్రాజ్ అభినందించారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**-ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్లో ఏఎస్పీ అంకిత్కుమార్సంక్వార్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్సెంటర్ నందు గల అనిల్ రెస్టారెంట్ ముందు ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లేని వాహనాలను, పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడుపటం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం లాంటివి నేరమని వాహనదారులకు తెలిపారు.

## ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశాల కొరకు, రెండవ విడత ఆన్లైన్ ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ, కృష్ణసాగర్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ధర్మాచారి శుక్రవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అభ్యర్థులు ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్లోడ్ చేసుకుని, పదవ తరగతి పాసై ఆగష్టు 01 నాటికి 14 సంవత్సరాలు నండి ఉండి, ఈ నెల 02 తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని ఆయన అన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది రైతులతో కలిసి శుక్రవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పక్కకు ఒరిగిన కరెంటు స్థంబాలను సరిచేసి విద్యుత్ వైర్లను మరమ్మత్తులు చేశారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్‌ల దగ్గర ఉన్న పిచ్చిచెట్లను తొలగించారు. మండల పరిధిలోని సీతారాంపురం, నర్సాపురం, రామారావుపేట తదితర గ్రామాలలో విద్యుత్ తీగల సమీపంలో ఉన్న చెట్లను తొలగించారు. ఆ గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఆటో స్ట్రార్టలను తొలగించి కెపాసిట్లను అమర్చుకోవాలని రైతులకు విద్యుత్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం విద్యుత్ ఏఈ మోహన్‌రెడ్డి, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం రామచందర్, రైతులు అన్నే సత్యనారాయణమూర్తి, కొడాలి లోకేష్‌బాబు, బొల్లోజు రవికుమార్, కొల్లి గోవిందరావు, అన్నె శ్రీనివాసరావు, కొడాలి మల్లికార్జునరావు, వెంకటకృష్ణ, కాంతారావు, అనిల్, సురేంద్ర, తదితర రైతులు పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి నివేదికలతో శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే మండల పరిషత్ సమావేశానికి హాజరు కావాలని ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దాతృత్వం చాటుకున్న వీపీఎస్ టీం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తమ స్నేహితుడు అకాల మరణం చెందడంతో తన స్నేహితుడి చెల్లెలు చదువు మధ్యలోనే ఆగిపోకుండా తమ వంతు సహాయంగా వీపీఎస్ టీం ఎడమకంటి యామినికు లాప్టాప్ అందించి దాతృత్వం చాటు కున్నారు. నాగినేని ప్రోలురెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎడమకంటి శ్రీనివాస్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెదండంతో తన చెల్లులు పై చదువుల నిమత్తం కొంత నగదు, లాప్టాప్ అవసరంఅవడంతో తన స్నేహితులు వీపీఎన్ టీంగాఏర్పడి తమ వంతు సహాయంగా లాప్టాప్‌ను అందించారు. శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీపీఎస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## బాలాజిపేటలో తల్లిపాల వారోత్సవాలు

బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త



అన్ని పోషక విలువలు కలిగిన తల్లిపాలను పిల్లలు పుట్టిన వెంటనే త్రాగిం చాలని తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమని అంగన్వాడి టీచర్ సరోజ అన్నారు. శుక్రవారం మం డలంలోని బాలాజిపేటలో తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన పిల్లలకు ఐదు నిమిషాలు త్రాగించాలని పెరుగుతున్న పిల్లలకు పది నుండి పదిహేను నిమిషాలు త్రాగించాలని తల్లిపాలు తేలికగా జీర్ణమవుతాయని తద్వారా తల్లికూడా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయన్నారు. పిల్లలో రోగనిరోదక శక్తి పెంపొందింప చేస్తాయన్నారు. తల్లి పిల్లలకు ఆరు నెలల పాటు పాలు ఇవ్వాలన్నారు. తల్లులు ప్రోటీన్స్, విటమిన్స్ ఉన్న ఆహారాలు తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, చేపలు, గుడ్లు తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత, సూరాంబ, సుజాత, స్థానిక మహిళలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సోయం వీరస్వామి సేవలు మరువలేనివి

### -ఘనంగా భీమవరంలో వీరస్వామి ద్వితీయ వర్ధంతి సభ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన మారాయిగూడెం పంచాయతీ భీమవరం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సీపీయం నాయకుడు సోయం వీరస్వామి సేవలు మరువలేనివని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్‌లు అన్నారు. సోయం వీరస్వామి రెండవ వర్ధంతి సభ భీమవరం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ .. ఏజెన్సీలోని మారుమూల గ్రామపంచాయతీ అయిన మారాయిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాలలో వీరస్వామి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందున్నారని, మారుమూల ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్, త్రాగునీరు తదితర సౌకర్యాల కల్పనలో తనవంతు కృషి చేశారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, బొల్లి సూర్యచంద్రరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

### - ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు

రాయపర్తి ఆగస్టు 2 ప్రభాతవార్త :





రాజ్యాంగ బద్ధమైన ఎస్సీ ఏబీసీ డీల వర్గీకరణకోసం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వర్గీకరణకు న వాకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వరంగల్ జిల్లా ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్, రాయపర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిర్ర మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీల వర్గీకరణకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖమంత్రి దామోదర నరసింహ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30ఏళ్లు సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ తీరుపను ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఎన్నో అవమానాలు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు గురై మాదిగ రిజర్వేషన్‌పోరాట సమితి ఉద్యమాన్ని ముందుకు నడిపిన మందకృష్ణ మాదిగకు వందనాలు తెలిపారు. ఈ వర్గీకరణ మన 59కులాలు వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రజలు సంతోషంగా సంబరాలు జరుపుకుంటున్నారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ తీర్పుచెప్పిన నేపథ్యంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని సీఎం స్పష్టంచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకవస్తామని సీఎం తెలిపారన్నారు.

## అన్ని గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించాలి

గార్ల, ఆగష్టు2 ప్రభాతవార్త:

ప్రస్తుత వర్షాకాలం ప్రారంభమైందున అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీల అధికారుల ఆద్వర్యంలో శానిటేషన్ నిర్వహిస్తు పరిసరాల పరిశుభ్రతలను పాటించి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సంబందిత మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులను కోరారు. సైడ్‌డ్రైనేజీ కాలువలను పూడికతీయాలని, రోడ్లవెంట పిచ్చిమొక్కలు, గడ్డిపొడలు పెరగకుండా శుభ్రం చేయించాలన్నారు. వాటర్‌ట్యాంకులను శుభ్రం చేయిస్తు క్లోరినేషన్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని దోమలు పెరగకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని పంచాయితీ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని ఆమే కోరారు. దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలని, జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని మండల ప్రజలకు ఆమే సూచించారు.

## మురుగునీటిలో పిచ్చిమొక్కలు నాటుతూ నిరసన

నెల్లికుదురు,ఆగష్టు 2, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామంలోని అంతర్గత రోడ్ల పక్కగా గుంతలు ఏర్పడి నీరు నిల్వ ఉండటంతో ముగురునీటిలో దోమలు చేరి విషజ్వరాలు వచ్చే ప్రమాధం పొంచి ఉన్నందున అధికారుల తక్షణమే స్పందించి గ్రామంలో శానిటేషన్‌లో బాగంగా దోమలు మందు పిచుకారీ చేయాలని సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వీదుల్లో నీటి నిల్వతోపాటు గ్రామంలోని 2,3,4వార్డుల ఎస్సీకాలనీలో గుంతలు ఎక్కువగా ఉండటంతో బురధనీరు ఎక్కువగా ఉండి డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో ఎన్నిసార్లు పాలకులకు తెలిపినా పట్టించుకోలేదని, ప్రస్తుతం అధికారులైనా పట్టించుకుని గ్రామంలో శానిటేషన్ కోసం బ్లీచింగ్ పౌడర్, దోమలమందును స్ప్రె చేయాలని కోరుతూ బురుధలో మొక్కలను నాటుతు నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు సంగీత, భద్రమ్మ, అన్నప్రేమ, ఎల్లమ్మ, సుగుణ, వెంకటమ్మ, చైతన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందచేత

నర్సింహులపేట,ఆగష్టు 2, ప్రభాతవార్త



మండలంలోని కౌంసల్య దేవిపల్లి గ్రామానికి చెందిన చట్ట నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు సహకారంతో సిఎం సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన నిధుల చెక్కులను శుక్రరవారం లబ్దిదారులకు అందచేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అద్యక్షులు బోరోజు లింగన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా సిఎం సహాయనిధి చెక్కులను మంజూరి కావడం పేదలకు వరంలాంటిదన్నారు. నరసింహారెడ్డి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తొర్రూరు,ఆగస్టు 02,ప్రభాతవార్త



తొర్రూరు బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట గ్రామంలో శుక్రవారం లక్ష్మీనరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ వై.రమ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్య సమస్యలకు గైనకాలజిస్ట్ రావడం అభినందనీ యమన్నారు .గ్రామస్తులు ఇలాంటి వైద్య శిబారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ కార్యదర్శి ప్రభు, కారోబార్ రమేష, చందర్, బాలవికాస కోఆర్డినేటర్ మద్దెల రమ, ఎం.సరిత, గైనకాల జిస్ట్ డాక్టర్ కుతుజా, ప్రసన్న, సంతోష్, పాషా, రాకేష్ పాల్గొన్నారు.